## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers


JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:238 | గురువారం మార్చి 26, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# ఆయిల్ సంక్షోభంలో భారత్ !

"మధ్యప్రాచ్యంలో యుద్ధ వాతావరణం నేపథ్యంలో భారత్‌లో కరోనాలాంటి దుర్భర పరిస్థితులు రాబోతు న్నాయని ప్రధాని మోదీ చేసిన హెచ్చరిక మనం అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితిని సూచిస్తోంది. ఎందుకంటే గల్ఫ్ ఆయిల్ దక్కితే తప్ప ఇక్కడ బండి నడవని పరిస్థితులు ఉన్నాయి."





దేశీయంగా మనం గ్యాస్ ఉత్పత్తి చేస్తున్నా... సోలార్ విద్యుత్ పొందుతున్నా మనమింకా స్వయం సమృద్ధి సాధించలేక పోయాం. ఇప్పుడిప్పుడే సోలార్ రంగంలో గణనీయమైన ప్రగతి సాధిస్తున్నాం. అయితే ఆయిల్‌కు ప్రత్యమ్నాయంగా మనం ఎదగడం లేదు. నేచరల్ గ్యాస్ లభ్యత అంతంత మాత్రంగానే ఉంది. చమురు వినియోగంలో రవాణా రంగానిది ప్రథమ స్థానం. రవాణా కార్యకలాపాలలో సహజవాయువు వినియోగం ఆశించిన విధంగా పెరగలేదు. రైల్వేస్‌లో సైతం డీజిల్ వినియోగం ఎక్కువే అయినా 90శాతానికి పైగా రైల్వే లైన్లు విద్యుదీకరణ కావడంతో ఆ చమురు వినియోగం 62శాతానికి తగ్గింది. విద్యుదుత్పాదనలో సహజవాయువుకు ప్రాధాన్యం అంతకంతకూ పెరిగిపోతోంది. వ్యవసాయ రంగంలో సన్నకారు రైతుల సాగు బావులకు విద్యుత్ పంపు సెట్లు అందించడం ద్వారా గ్రామీణ విద్యుత్ సరఫరాకు ఊతమివ్వడం డీజిల్ వినియోగాన్ని తగ్గించడంలో భాగమే. అనేక రాష్ట్రాల్లో వ్యవసాయ పంపుసెట్లు ఇప్పటికీ డీజిల్‌పై ఆధారపడి ఉండగా ఎరువుల కర్మాగారాలు గ్యాస్ ఆధారితంగా ఉన్నాయి. ఎరువుల ఉత్పత్తికి అవసరమైన రసాయనాలు సైతం గల్ఫ్ దేశాల నుంచే దిగుమతి అవుతున్నాయన్న విషయం విస్మరించలేనిది. ఇరాన్‌తో యుద్ధం ఇప్పట్లో ముగుస్తుందా అన్నది కూడా సందేహంగానే ఉంది. ట్రంప్ మూర్ఖత్వంపైనే యుద్ధం ముగింపు ఆధారపడి ఉంది. వెనిజులాను చెరపట్టినట్లుగా ఇరాన్‌ను చెరపట్టవచ్చన్న ట్రంప్ ఎత్తుగడలు ఫలించలేదు. ట్రంప్ అంచనాలు తలికిందులు అయ్యాయి. ఇరాన్ ధీటుగా స్పందిస్తోంది. వెంటనే ముగిసినా దాని తాలూకు నష్టాలు భరించి ముందుకు వెళ్లడానికి కనీసం ఓ ఐదారు నెలలు పడుతుంది. ఈ దశలో ఆయిల్ వాడకాలు తగ్గించుకోవడం మంచిది. దేశీయ ఉత్పత్తులను మాత్రమే వాడాలన్న నిబంధన రావాలి. పేజి 2లో ▶

# ఆపరేషన్ 'ఊర్జా సురక్షా'..

## చమురు నౌకలకు మన నేవీ భద్రత ఇలా..!



పశ్చిమాసియా యుద్ధ మేఘాలను దాటి కొన్ని చమురు, గ్యాస్ నౌకలు ఒక్కొక్కటిగా భారత్‌కు చేరుకుంటున్నాయి. దేశీయ ఇంధన ప్రయోజనాలను కాపాడటంలో భాగంగా ఈ నౌకల భద్రత కోసం భారత నేవీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. 'ఆపరేషన్ ఊర్జా సురక్షా'ను ప్రారంభించి.. చమురు/ఎల్పీజీ నౌకలను సురక్షితంగా హర్మూజ్‌ను దాటిస్తోంది. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన వివరాలను కొన్ని ఆంగ్ల పత్రికలు ప్రచురించాయి. పేజి 2లో ▶

# ట్యాంకర్లు సకాలంలో రాకపోవడంతోనే నో స్టాక్ బోర్డులు: మంత్రి ఉత్తమ్



- రాష్ట్రంలో రాబోయే 2 నెలలకు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని మంత్రి స్పష్టం చేశారు.
- ట్యాంకర్లు సకాలంలో బంకులకు చేరుకోకపోవడం మరియు వదంతుల వల్ల ప్రజలు ఒక్కసారిగా ఎగబడటమే దీనికి ప్రధాన కారణం.
- గృహ అవసరాలకు, హాస్టళ్లకు, ఆసుపత్రులకు గ్యాస్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేదని, దీనిపై నిరంతర పర్యవేక్షణ జరుగుతోందని తెలిపారు.

2లో

# ధూళిపాళ్ల కుమార్తె వివాహానికి హాజరైన సీఎంలు చంద్రబాబు, రేవంత్





గుంటూరు (కలెక్టరేట్): గుంటూరు జిల్లా పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర చిన్న కుమార్తె వివాహానికి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. గుంటూరులోని శ్రీకన్వెన్షన్‌లో నాగసాయి వైదీప్తి- కెవిన్ రామ్ వివాహం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి సీఎంలు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వారితో పాటు ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, మంత్రులు నారా లోకేశ్, పయ్యావుల కేశవ్, అనిత, సంధ్యారాణి, సవిత, పలువురు ఎమ్మెల్యేలు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పునరావాస కుటుంబాలకు

# రూ.15 లక్షల చెక్కులు




హైదరాబాద్: అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజన కుటుంబాల పునరావాస ప్రక్రియకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పునరావాస ప్రాంతాలకు వెళ్లేందుకు అంగీకరించిన 14 కుటుంబాలకు అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రూ.15 లక్షల చొప్పున చెక్కులు పంపిణీ చేశారు. మొదటి దశలో సార్లపల్లి, కుడిచింతలబైలు, తాటిగుండాలపెంట, కొల్లంపెంట గ్రామాలకు చెందిన 417 కుటుంబాలకు పునరావాసం కల్పించనున్నారు.

గిరిజనులకు రెండు విధాలుగా ప్రభుత్వం పునరావాసం చేపడుతోంది. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ప్రాంతంలోని 160 కుటుంబాలకు రూ.15 లక్షల చొప్పున నగదు పరిహారం ఇస్తున్నారు. మరో 257 కుటుంబాలకు నాగర్‌కర్నూలు జిల్లా బచారం వద్ద గృహ వసతితో పాటు.. 5 ఎకరాల వ్యవసాయ భూమి ఇస్తున్నట్లు అటవీ శాఖ తెలిపింది. నాలుగు గ్రామాలకు చెందిన కుటుంబాలకు రూ.62.55 కోట్లు కేటాయించారు. నగదు పరిహారం కోసం రూ.24 కోట్లు... గృహ వసతి కోసం రూ.38.55 కోట్లు ఖర్చు చేయనున్నారు.

పేజి 2లో ▶

- నగదు పరిహారం: 160 కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 15 లక్షల చొప్పున నేరుగా నగదు పంపిణీ.
- భూమి మరియు వసతి: 257 కుటుంబాలకు నాగర్‌కర్నూలు జిల్లా బచారం వద్ద నివాసంతో పాటు 5 ఎకరాల వ్యవసాయ భూమి కేటాయింపు.
- నగదు పరిహారం కోసం: రూ. 24 కోట్లు.
- గృహ వసతి & మౌలిక సదుపాయాల కోసం: రూ. 38.55 కోట్లు.

# లోకేశ్‌కు మంచి పేరు రావడం చూసి జగన్ రగిలిపోతున్నారు: మంత్రి అనగాని



అమరావతి: ఆర్సెలార్ మిత్తల్ స్టీల్ ప్లాంట్.. ఉత్తరాంధ్రను ఇండస్ట్రియల్ హబ్‌గా మార్చనుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ (ఌాఋఘ్రుఋఅఱ ఞ్ఘ్ఋ్రాతీఝుఝుఇ) అన్నారు. స్టీల్ ప్లాంట్ వచ్చేందుకు మంత్రి నారా లోకేశ్ చేసిన కృషే ప్రధాన కారణమని చెప్పారు. రాష్ట్రానికి వచ్చే పరిశ్రమల క్రెడిట్ తనదేనని జగన్ అంటున్నారని మండిపడ్డారు. మొన్న గూగుల్ డేటా సెంటర్, నేడు మిత్తల్ స్టీల్ ప్లాంట్‌పై తనకు అలవాటైన అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. లోకేశ్‌కు మంచి పేరు రావడం చూసి రగిలిపోతున్నారని చెప్పారు. యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా లోకేశ్ స్టీల్ ప్లాంట్ తీసుకొచ్చారని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు లక్షన్నర మందికి ఉపాధి లభించనుందన్నారు. 2లో..

# ఎల్పీజీ నుంచి పీఎన్‌జీ వైపు మళ్లిస్తాం: మంత్రి నాదెండ్ల

- పట్టణ ప్రాంతాల్లో వినియోగదారులను సిలిండర్ల నుండి పైప్డ్ నేచురల్ గ్యాస్ వైపు మళ్లించేలా కొత్త పాలసీని తీసుకురాబోతున్నారు.
- బ్లాక్ మార్కెట్‌పై ఉక్కుపాదం: సిలిండర్ల అక్రమ విక్రయాలపై కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటివరకు 800 కేసులు నమోదు చేసి, 3,540 సిలిండర్లను సీజ్ చేశారు.



2లో..

# అరటి రైతులను ఆదుకోవాలి: వైఎస్ షర్మిలా రెడ్డి

- బనానా ప్రాసెసింగ్ యూనిట్ కేవలం ఎన్నికల స్టంట్
- వైసీపీ నేతల తీరుపై ధ్వజమెత్తిన ఏపీసీసీ చీఫ్
- రైతుల పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తా
- ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జగన్ ఎందుకు నిద్రపోయారు
- ధర స్థిరీకరణ నిధితో కూటమి ప్రభుత్వం ఆదుకోవాలి



2లో..

# సిద్దిపేటలో రేవంత్‌రెడ్డే పోటీ చేయాలి..



# వార్తల ఎఫెక్ట్? పెట్రోల్ కోసం ఎగబడ్డ జనం.. గంటల తరబడి నిరీక్షణ.

**జనసముద్రం న్యూస్: హైతాబాద్, 25 మార్చి రంగారెడ్డి జిల్లా, షాబాద్ మండలం.**





పెట్రోల్ బంకుల వద్ద మంగళవారం రాత్రి అనూహ్య రద్దీ నెలకొంది. పెట్రోల్ కొరత ఏర్పడబోతుందన్న ప్రచారం హెచ్చరికల నేపథ్యంలో వాహనదారులు ఒక్కసారిగా బంకులకు చేరుకోవడంతో పరిస్థితి అదుపు తప్పింది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు పెద్ద సంఖ్యలో రావడంతో బంకుల వద్ద కిలోమీటర్ల మేర క్యూలు కనిపించాయి. చాలా చోట్ల గంటల తరబడి వేచి చూసినా ఇంధనం దొరక్క వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. మరికొన్ని చోట్ల వాహనదారుల మధ్య వాగ్వాదాలు జరగడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని సర్దుబాటు చేయాల్సి వచ్చింది. పెట్రోల్ నిల్వలు నిండుకోవడంతో కొన్ని బంకుల యాజమాన్యాలు 'నో స్టాక్' బోర్డులు తగిలించాయి.

# శివగంగ నీటిలో పడి వృద్ధ మహిళ మృతి.

**మహేశ్వరం, మార్చి 25, జనసముద్రం:**



మహేశ్వరం శివగంగ నీటిలో పడి ఒక వృద్ధ మహిళ మృతి చెందిన సంఘటన మహేశ్వరం పోలీస్ స్టేషన్ కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్ఐ రాఘవేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. శివగంగ నీటిలో ఒక మహిళ మృతి చెందిన విషయాన్ని సమాచారం అందుకున్న పోలీస్ స్టేషన్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికి తీశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఎరుపు రంగు చీర, రెండు చేతులకు పచ్చబొట్లు, బంగారు రంగు గాజులు, ఎరుపు రంగు పూసల గొలుసు కలిగి ఉందని ఆయన తెలిపారు. దాదాపు 55 నుండి 65 సంవత్సరాల మధ్య ఉంటుందని అన్నారు. ఈ మహిళ గురించి ఎవరైనా సమాచారం తెలిసిన వారు 8712 662368, 871266 2404, 871266 2684 అనే ఫోన్ నెంబర్ల ను సంప్రదించాలని ఎస్సై తెలిపారు.

# గుకార్లను నమ్మవద్దు -- ఇంధన కొరత లేదు
# హైదరాబాద్ సీపీ వి.సి. సజ్జనార్

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ మార్చ్ 25**



హైదరాబాద్ నగరంలో ఇంధన కొరతపై వ్యాపిస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని హైదరాబాద్ పోలీసు కమిషనర్ వి.సి. సజ్జనార్ (ఐపిఎస్) స్పష్టం చేశారు. నగరంలో దాదాపు 60 రోజుల వరకు సరిపడేంత పెట్రోల్ మరియు డీజిల్ నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు.అనవసరంగా తమ వాహనాల ట్యాంకులను పూర్తిగా నింపుకోవడం ద్వారా గందరగోళ పరిస్థితులు సృష్టించవద్దని సీపీ సూచించారు. ఇంధన సరఫరాపై అపోహలు వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఇంధన సరఫరా పరిస్థితులపై బుధవారం టీజీ సీసీసీ లో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ హరిచందన (ఐఏఎస్), అదనపు సీపీ తఫ్సీర్ ఇక్బాల్ (ఐపిఎస్), జాయింట్ సీపీ శ్రీమతి శ్వేతా (ఐపిఎస్), అలాగే సివిల్ సప్లైస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీపీ సజ్జనార్ మాట్లాడుతూ, చమురు కంపెనీలతో నిరంతరం సంప్రదింపులు కొనసాగుతున్నాయని, నగరానికి ఇంధన సరఫరా ఎలాంటి అంతరాయం లేకుండా జరుగుతోందని తెలిపారు. ప్రజలు ప్రశాంతంగా ఉండి అధికారిక సమాచారం మాత్రమే నమ్మాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**



చొప్పదండి మండలం రేవెల్లి గ్రామంలో ఇరుగు రాళ్ల సరీన్ కుమార్ నాలుగు రోజుల క్రిందట మహారాష్ట్రలోని చంద్రాపూర్ తమ యొక్క బంధువులు చనిపోతే తన ఇంటికి తాళం వేసి వెళ్లడం జరిగింది. తిరిగి ఇంటికి వచ్చి చూడగా తాళం పగలగొట్టి ఉండడంతో పోలీసులకు సమాచారం అందించడం జరిగింది. పోలీసులు తమ యొక్క క్లూస్ టీం సహాయంతో ఫింగర్ ప్రింట్స్ కలెక్ట్ చేయడం జరిగింది. సరీన్ కుమార్ ఇంట్లో అర తులం బంగారం దొంగతనం జరిగింది, అలాగే తన ఇంటి పక్కన ఉన్న రేకుల లక్ష్మారెడ్డి గారి ఇంట్లో కూడా దొంగతనం జరిగింది రేకుల లక్ష్మారెడ్డి ఖమ్మం జిల్లాలో ఉన్న తన చిన్న కూతురు దగ్గరికి వెళ్లడం వలన వాళ్ళింట్లో పోయిన వస్తువుల విలువ తెలియాల్సి ఉంది. ప్రస్తుతం సరీన్ కుమార్ దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి పోలీసు వారు దర్యాప్తు చేస్తున్నారు.

# ఎల్పీజీ నుంచి పీఎన్జీ వైపు మళ్లిస్తాం: మంత్రి నాదెండ్ల

మొదటి పేజీ తరువాయి

అమరావతి: ఏపీలో ఎక్కడా గ్యాస్ కొరత లేదని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులతో కొందరు ముందు జాగ్రత్తగా బుకింగ్‌లు చేస్తున్నారని చెప్పారు. పైప్డ్ గ్యాస్‌పై కొత్త పాలసీ తీసుకువచ్చేలా ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకుంటుందన్నారు.

"వాణిజ్య అవసరాలకు ఇచ్చే గ్యాస్ సరఫరాను కేంద్రం పెంచింది. రెస్టరంట్లు, విద్యాసంస్థలకు సరఫరా పెంచేలా చర్యలు తీసుకుంటున్నాం. పట్టణాల్లో ప్రజలు పైప్డ్ గ్యాస్ కోసం నమోదు చేసుకోవచ్చు. సోలార్, ఇండక్షన్ కుకింగ్ స్టవ్‌లను వినియోగించేలా చర్యలు తీసుకుంటున్నాం. సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌లో అమ్మకుండా ప్రత్యేక తనిఖీలు చేస్తున్నాం. అక్రమాలపై 800 కేసులు నమోదు చేసి 3,540 సిలిండర్లు సీజ్ చేశాం. బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. కచ్చితంగా వన్ టైమ్ పాస్‌వర్డ్ ద్వారానే గ్యాస్ సరఫరా జరపాలని ఆదేశాలిచ్చాం. అర్హత లేని వారి చేతుల్లోకి సిలిండర్లు వెళ్లకుండా చూసుకునే బాధ్యత మాపై ఉంది. పట్టణాల్లోని ప్రజలు పైప్డ్ గ్యాస్ కోసం నమోదు చేసుకోవచ్చు. పట్టణాల్లోని వినియోగదారులను ఎల్పీజీ నుంచి పీఎన్జీ వైపు మళ్లిస్తాం. రాష్ట్రంలో ఎక్కడా పెట్రోల్, డీజిల్ కొరత లేదు" అని తెలిపారు.

# అరటి రైతులను ఆదుకోవాలి: వైఎస్ షర్మిలా రెడ్డి

మొదటి పేజీ తరువాయి

వైసీపీ జోలికి వెళ్లాల్సిన అవసరం తనకు లేదని, అయితే తన జోలికి వస్తే అఫెన్సివ్ గేమ్ ఆడగలనని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి హెచ్చరించారు. కడపలో బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ తన లక్ష్యం జగన్ మోహన్ రెడ్డి కాదని, కేవలం అరటి రైతుల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నానని స్పష్టం చేశారు. పులివెందులలో ఎన్నికల కోడ్ రావడానికి నెల ముందే బనానా ప్రాసెసింగ్ యూనిట్‌ను హడావిడిగా ప్రారంభించారని విమర్శించారు. అప్పట్లో ప్లాంట్‌లో బోర్ వెల్స్, ఆర్ఓ ప్లాంట్ వంటి కనీస వసతులు కూడా లేవని, కేవలం ఓట్ల కోసమే రిబ్బన్ కట్ చేశారని ఆరోపించారు. 2024 మార్చి 11న జగన్ ప్రారంభించిన ఈ ప్లాంట్‌లో ఇప్పటివరకు ఒక్క అరటి గెల కూడా స్టోరేజీ చేయలేదని ఆమె తెలిపారు.

**ప్రభుత్వ నిర్లక్ష్యంపై ప్రశ్నలు**

గత ప్రభుత్వం ఐదేళ్లు నిద్రపోయి, ఎన్నికలకు ముందు మాత్రమే నిద్రలేచిందని షర్మిలా రెడ్డి విమర్శించారు. సిద్ధం సభల పేరుతో తిరుగుతూ రిబ్బన్లు కట్ చేయడం తప్ప రైతులకు జరిగిన మేలు ఏమీ లేదని ఆరోపించారు. బనానా ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా ఎన్ని టన్నులు స్టోరేజీ చేశారో లెక్కలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. రైతుల కోసం పోరాటం చేస్తుంటే మద్దతు ఇవ్వాల్సింది పోయి, తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం సరికాదని హితవు పలికారు. విజయమ్మ రాసిన లేఖపై వైసీపీ నేతలు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని, ఆ లేఖ సుప్రీంకోర్టు తీర్పుతో సమానమని ఆమె వ్యాఖ్యానించారు.

**రైతులకు గిట్టుబాటు ధర**

రాయలసీమలో పండే నాణ్యమైన అరటికి గల్ఫ్ దేశాల్లో డిమాండ్ ఉన్నప్పటికీ, ప్రస్తుతం యుద్ధం కారణంగా ఎగుమతులు తగ్గి ధర పతనం కావడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని షర్మిలా రెడ్డి తెలిపారు. ఫిబ్రవరి వరకు టన్నుకు 26 వేల రూపాయలు ఉన్న ధర, ఇప్పుడు 4 వేలకు పడిపోవడం దారుణమన్నారు. కోల్డ్ స్టోరేజీలు లేక రైతులు పంటను పొలాల్లోనే వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అరటిని కొనుగోలు చేసి పాఠశాలలకు సరఫరా చేయాలని సూచించారు. ధర స్థిరీకరణ నిధిని పెంచి కూటమి ప్రభుత్వం అరటి రైతులను ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

# లోకేశ్‌కు మంచి పేరు రావడం చూసి జగన్ రగిలిపోతున్నారు: మంత్రి అనగాని

మొదటి పేజీ తరువాయి

మాట తప్పి, మడమ తిప్పిన వ్యక్తి జగన్: మంత్రి గొట్టిపాటి

ఇచ్చిన హామీలపై మాట తప్పి, మడమ తిప్పిన వ్యక్తి జగన్ అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. ఇసుక దోపిడీతో నీటిపారుదల రంగాన్ని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. ఆస్తులు కొల్లగొట్టడం, వ్యవస్థల నిర్వీర్యం తప్ప ఆయన చేసిందేమీ లేదన్నారు. మద్యనిషేధం హామీతో వచ్చి కల్తీ మద్యంతో రాష్ట్రాన్ని దోచుకున్నారని ఆరోపించారు. తల్లికి వందనం పథకాన్ని ఒక బిడ్డకే పరిమితం చేసి మోసం చేశారని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వం వచ్చాక గుండ్లకమ్మ ప్రాజెక్టును బాగు చేసిందని తెలిపారు.


# సీఆర్డీఏ-2014 తీర్మానం సవరణ.. 28న ఏపీ అసెంబ్లీలో ప్రత్యేక సమావేశం

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: అమరావతికి చట్టబద్ధత కల్పించే విషయంలో కేంద్ర కేబినెట్ తీర్మానానికి రంగం సిద్ధమైంది. ఈ క్రమంలో చట్టపరమైన ఇబ్బందులు తలెత్తకుండా కేంద్రం ముందు జాగ్రత్తలు తీసుకుంటోంది. సీఆర్డీఏ–2014 తీర్మానాన్ని సవరించాలని ఏపీకి సూచించింది. ఈ సూచన మేరకు ఈ నెల 28న శాసనసభలో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. అమరావతిని రాష్ట్ర రాజధానిగా ప్రకటిస్తూ తీర్మానం చేయనున్నారు. ఈ తీర్మానాన్ని ఏపీ ప్రభుత్వం కేంద్రానికి పంపనుంది. ఈ పార్లమెంటు సమావేశాల్లోనే అమరావతిపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. 2024 జూన్ 2 నుంచి అమరావతిని రాజధానిగా ప్రకటించాలని గతంలో ఏపీ కోరిన విషయం తెలిసిందే.

## అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పునరావాస కుటుంబాలకు
# రూ.15 లక్షల చెక్కులు

మొదటి పేజీ తరువాయి




బచారం వద్ద ఇప్పటికే పైలట్ ప్రాజెక్టు పనులు ప్రారంభమైనట్లు అటవీ శాఖ వెల్లడించింది. సుమారు 1,501 హెక్టార్ల అటవీ భూమి పునరుద్ధరిస్తే.. పులులు సహా వన్యప్రాణులు స్వేచ్ఛగా సంచరించే పరిస్థితులు ఏర్పడతాయని అటవీ శాఖ తెలిపింది. విద్య, వైద్యం వంటి సదుపాయాలకు ఇన్నాళ్లు దూరమైన అడవి బిడ్డలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

గిరిజనుల జీవితాల్లో అభివృద్ధి నింపడంతో పాటు.. అటవీ, వన్యప్రాణుల సంరక్షణకు సమాన ప్రాధాన్యం ఇస్తామన్నారు. ఆధునిక పాఠశాలలు, అంగన్‌వాడీలు, డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలు అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. స్వయం సహాయక సంఘాలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ద్వారా వారి ఆర్థిక స్వావలంబనను బలోపేతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మంత్రులు కొండా సురేఖ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు.

# ఆయిల్ సంక్షోభంలో భారత్ !

మొదటి పేజీ తరువాయి

దేశీయ వస్తువులను వాడేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకోవాలి. రైతులు పండించే పంటలకు తోడు,దేశానికి అవసరమైన పంటలను పండించేలా రైతులను ప్రోత్సహించాలి. దిగుమతులను తగ్గించు కోవడం లేదా నిలిపి వేయడం అసవరం. మధ్యప్రాచ్య దేశాలలో తరచూ యుద్ధ ఉద్రిక్తతలు నెలకొనడం పరిపాటి. ఈ దేశాల చమురు ఉత్పత్తులపై ఆధారపడ్డ దేశాలు, మరీ ముఖ్యంగా భారత్ యుద్ధ పరిస్థితులు తలెత్తిన ప్రతిసారీ తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొంటుంది. ఇప్పుడూ అదే జరుగుతోంది. అరబ్ దేశాలు, ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు ఉత్పన్నమైన ప్రతిసారీ చమురు ధరలు పెరుగుతాయి. వెనువెంటనే ద్రవ్యోల్బణం ముమ్మరమవుతుంది. భారత ఆర్థిక వ్యవస్థ పురోగతికి విఘాతం వాటిల్లుతుంది. రాజకీయ అంశాలకు తోడుగా సైనిక సమీకరణలు, దౌత్య వ్యవహారాల విభిన్న సవాళ్ళ మధ్య భారత్ ఆచితూచి అడుగులు వేస్తోంది. ఇప్పటి వరకు దౌత్యపరంగా భారత్ తడబాటు లేకుండా నెగ్గుకు వస్తోంది. ఎక్కడ తప్పటడుగు వేసినా భారత ఆర్థిక వ్యవస్థ భారీ మూల్యం చెల్లించు కోవల్సివస్తుంది. గోరుచుట్టుపై రోకటిపోటులా తాజా యుద్ధం కారణంగా చమురు ధరల పెరుగుదల, అలభ్యత వంటి ప్రతికూల పరిస్థితులలో భారత్ దెబ్బతింటోంది.. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం ఇప్పటికే దాడి చేస్తున్నాయి. ప్రస్తుతం ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికా–ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధ పరిణామాలను గమనిస్తుంటే ఇదంతా ప్రపంచ వినాశనానికి దారితీసేలా ఉంది. మధ్యప్రాచ్యంలో యుద్ధ భయాలు చెలరేగిన ప్రతిసారీ చమురు ధరలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రపంచంలో వస్తున్న ఒడిదుడుకుల దృష్ట్యా భారత ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలపై భారత ప్రభుత్వం దృష్టి పెట్టింది. అందులో భాగంగా బొగ్గు ఉత్పత్తిని పెంచింది. 1990వ దశకంలో సరళీకృత ఆర్థిక విధానాలతో పారిశ్రామికాభివృద్ధి ఇతోధికమయిన కారణంగా చమురు, సహజ వాయువు అవసరాలు మున్నెన్నడు లేని విధంగా పెరిగిపోయాయి. వాటి దిగుమతులపై ఆధారపడడమూ అనూహ్యంగా పెరిగిపోయింది. కీలకమైన విద్యుత్ ఉత్పత్తి రంగంలో కాలుష్యకారక వాయు ఉద్గారాలను నియంత్రించేందుకు బొగ్గు వినియోగాన్ని తగ్గిస్తూ క్రమేణా సహజవాయువు వినియోగాన్ని అధికం చేశారు. అయితే విద్యుదుత్పాదనకు వినియోగిస్తున్న సహజవాయువు విదేశాల నుంచి దిగుమతి చేసుకునేదే కావడం గమనార్హం. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి అనేది దిగుమతి చేసుకుంటున్న చమురు ధరలపై ఆధారపడి ఉన్నది. రష్యా నుంచి దిగుమతి చేసుకున్న చమురును స్థానిక విపణిలో విక్రయించకుండా విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. అరేబియా సముద్ర తీరస్థ ఎనిమిది దేశాలు భారత్‌కు చమురు సరఫరా చేస్తున్నాయి. అదే అమెరికా నుంచి దిగుమతి చేసుకోవడానికి ప్రాధాన్యమిస్తే మార్కెట్ ఆధిపత్య ధోరణితో వ్యవహరించే ఆ ఒక్క దేశంపై మాత్రమే ఆధారపడవల్సి ఉంటుంది. అయితే ఇప్పట్లో ఈ యుద్ధం ముగిసినా ముప్పు తప్పేలా లేదు. రేపు మరెలాంటి ముప్పు వస్తుందో చెప్పలేం. అందువల్ల భారత్ స్వయం సమృద్ధి దిశగా అడుగుల వేయాలి. ప్రజలను అందుకు సన్నద్ధం చేయాలి.

# ఆపరేషన్ 'ఊర్జా సురక్షా'..

మొదటి పేజీ తరువాయి

**హర్మూజ్ వద్దకు యుద్ధ నౌకలు..**

సాధారణంగా భారత్ వచ్చే చమురు/గ్యాస్ నౌకలు సౌదీ అరేబియాలోని రాస్ తనురా వంటి పోర్టుల నుంచి ప్రయాణం ప్రారంభిస్తాయి. ఇవి పర్షియన్ గల్ఫ్ మీదుగా హర్మూజ్ జలసంధి వద్దకు చేరుకుంటాయి. నౌక వేగం, ప్రయాణించే మార్గాన్ని బట్టి ఇందుకు గరిష్ఠంగా రెండు రోజుల సమయం పడుతుంది. ప్రస్తుతం ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ జలసంధి వద్దే వందలాది నౌకలు చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. దీంతో వాటిని సురక్షితంగా తీసుకొచ్చేందుకు భారత నౌకాదళం రంగంలోకి దిగింది. ఇరాన్ అధికారుల నుంచి అనుమతులు తీసుకోవడంతో పాటు నౌకలు జలసంధి దాటేవరకు అనుక్షణం వాటికి సహాయసహకారాలు అందిస్తోంది. హర్మూజ్ దాటిన తర్వాత ఈ నౌకలు గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లోకి ప్రవేశించి అక్కడినుంచి అరేబియా సముద్రంలోకి వస్తాయి. దీంతో ఈ రెండు ప్రాంతాల వద్ద భారత నేవీ 5 యుద్ధ నౌకలను మోహరించింది.

ఈ యుద్ధ నౌకల సహకారంతోనే ఇటీవల రెండు గ్యాస్ ట్యాంకర్లు పైన్ గ్యాస్, జగ్ వసంత్ అంతర్జాతీయ జలాల్లోకి ప్రవేశించి భారత్ దిశగా పయనిస్తున్నాయి. అంతకుముందు శివాలిక్, నందాదేవి వంటి గ్యాస్ నౌకలు కూడా ఈ ఆపరేషన్‌లో భాగంగానే దేశీయ పోర్టులకు చేరుకోగలిగాయి. ప్రస్తుతం ఇక్కడ భారత్‌కు రావాల్సిన 22 నౌకలు తరలింపునకు సిద్ధంగా ఉన్నాయి. వీటిల్లో 20 వరకు ఎల్పీజీ, ఎల్ఎన్జీ, క్రూడ్ ఆయిల్ రవాణా చేస్తున్నవే..!

**సేఫ్ రూట్‌ను చెబుతూ..**

సాధారణంగా సముద్రంలో ప్రయాణం హైడ్రోగ్రాఫిక్ చార్ట్‌లు, నావిగేషన్ వ్యవస్థల ఆధారంగా ఉంటుంది. ప్రస్తుతం ఉద్రిక్తతల నేపథ్యంలో హర్మూజ్ జలసంధి సమీపంలో ఇరాన్ సీమైన్స్‌ను అమర్చినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. వీటిల్లో చాలావరకు బయటకు కన్పించవు. వీటి కారణంగా నౌకలకు తీవ్ర ముప్పు పొంచి ఉంటుంది. అందుకే, ఈ సీమైన్స్ తగలకుండా నౌకలను హర్మూజ్‌ను దాటించడం అత్యంత ఆవశ్యకం. దీన్ని గుర్తించిన భారత నేవీ.. మన నౌకల కోసం ప్రత్యేక హైడ్రోగ్రాఫిక్ చార్ట్‌లను రూపొందిస్తోంది. నిఘా నౌకలతో సముద్ర గర్భాన్ని స్కాన్ చేసి నావిగేషన్ రూట్స్‌ను గుర్తిస్తోంది. ఆయా మార్గాలను నౌకలకు ఎప్పటికప్పుడు అందిస్తూ వాటిని హర్మూజ్ నుంచి తీసుకొస్తోంది.

**హర్మూజ్‌లో ఛార్జీలపై గందరగోళం..**

ఇదిలాఉండగా.. హర్మూజ్ జలసంధిని దాటే నౌకలకు ఛార్జీలు విధిస్తామని ఇరాన్ చెప్పినట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. అవన్నీ అవాస్తవమని భారత్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం తెలిపింది. అయితే, దీనిపై తాజాగా ఇరాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి చేసిన వ్యాఖ్యలు గందరగోళం సృష్టిస్తున్నాయి. హర్మూజ్‌లో నౌకల సురక్షిత ప్రయాణానికి ఫీజులు వసూలు చేస్తామని ఓ మీడియా ఇంటర్వ్యూలో ఆయన చెప్పడం గమనార్హం. మరోవైపు, అమెరికా–ఇజ్రాయెల్ సంబంధిత నౌకలు మినహా మిగిలినవన్నీ హర్మూజ్ మీదుగా ప్రయాణించవచ్చని ఐరాస సమావేశంలో ఇరాన్ ప్రకటన చేసింది.

# ట్యాంకర్లు సకాలంలో రాకపోవడంతోనే నో స్టాక్ బోర్డులు: మంత్రి ఉత్తమ్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: పెట్రోల్, డీజిల్ లభ్యత విషయంలో ప్రజలు అపోహలను నమ్మొద్దని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి (ఖ్శుఎ ఎబమ్శుతీ తీవసఎఎ) అన్నారు. ఆయిల్ కంపెనీలు కూడా సరిపడా నిల్వలు ఉన్నట్లు చెబుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో 2 నెలలకు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని చెప్పారు. అసెంబ్లీలో ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. వదంతుల కారణంగా పెట్రోల్, డీజిల్ ఎక్కువగా కొనుగోలు చేయడం వల్లే బంకుల్లో రద్దీ నెలకొందని తెలిపారు. క్యాన్లు, కంటెయినర్లలో ఇంధనాన్ని తీసుకెళ్లడం చట్టవిరుద్ధమని చెప్పారు. అలా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు."ట్యాంకర్లు సకాలంలో రాకపోవడం వల్లే బంకుల్లో నో స్టాక్ బోర్డులు వెలిశాయి. గృహ అవసరాలకు గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బంది లేదు. వసతి గృహాలు, ఆసుపత్రులకు గ్యాస్ కొరత లేకుండా మానిటరింగ్ చేస్తున్నాం. హైదరాబాద్‌లో 596 పెట్రోల్ బంకులు పూర్తిగా పనిచేస్తున్నాయి. ఏ బంకునూ మూసివేయడానికి అనుమతించం. కమర్షియల్ సిలిండర్ల విషయంలో కేంద్రంతో మాట్లాడుతున్నాం. చట్టవిరుద్ధంగా నింపిన 2,952 కమర్షియల్ సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు" అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. వదంతులను నమ్మొద్దు: సజ్జనార్ హైదరాబాద్‌లో పెట్రోల్, డీజిల్ కొరత ఉందని సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను నమ్మవద్దని నగర కలెక్టర్ హరిచందన, సీపీ సజ్జనార్ తెలిపారు. కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియా వార్తలపై నిఘా పెట్టామన్నారు.

# సిద్దిపేటలో రేవంత్‌రెడ్డే పోటీ చేయాలి..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు సవాల్ చేశారు. సిద్దిపేటలో ఎవరో ఎందుకు.. రేవంత్‌రెడ్డే పోటీ చేయాలని డిమాండ్ చేశారు. పోటీకి ఆయన్ను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు."తలకిందులుగా తపస్సు చేసినా.. రేవంత్‌రెడ్డి మళ్లీ సీఎం కారు. ఎప్పుడు గోల్ కొట్టాలో మాకు బాగా తెలుసు. జీవన్‌రెడ్డి బీఆర్ఎస్‌లోకి వస్తారో లేదో.. చెప్పడం కంటే చూస్తేనే బాగుంటుంది. నియోజకవర్గాల పునర్విభజనతో మా పార్టీకి మేలు జరుగుతుంది" అని హరీశ్‌రావు అన్నారు.ఇటీవల సిద్దిపేట జిల్లా నర్మెటలో నిర్వహించిన సభలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేటలోనూ కాంగ్రెస్ గెలవాలన్నారు. అక్కడ గెలిచిన వ్యక్తికి మంత్రి పదవి ఇస్తానని చెప్పారు. ఈక్రమంలో తాజాగా హరీశ్‌రావు స్పందించడం గమనార్హం.

# విద్యారంగ బలోపేతంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి.

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 25, 2026:





విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లాలోని కాసిపేట మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు తరగతి గదులు, భోజనశాల నిర్మాణ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సింగ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగాన్ని బలోపేతం చేస్తూ అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సౌకర్యాలను కల్పించి నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్య బోధన అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ క్రమంలో పాఠశాలలో చేపట్టిన అదనపు తరగతి గదులు, భోజనశాల నిర్మాణ పనులు, అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. 8వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాల వివరాలు అడిగి తెలుసుకుని విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటిని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. మండల కేంద్రంలో పారిశుధ్య నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువల వ్యవస్థ, నివాస ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, రహదారులు, మురుగు కాలువలలో ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి శుభ్రంగా ఉంచాలని తెలిపారు. లబ్ధిదారులు తమకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను నిబంధనల ప్రకారం నిర్మించుకోవాలని, ఆ దిశగా అధికారులు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం లంబడితండ (కె) గ్రామంలో పారిశుధ్య నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామంలోని పల్లె దవాఖానను సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, పారిశుధ్య నిర్వహణ, రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విదుల పట్ల సమయపాలన పాటించాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. పెద్దనపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి గ్రామంలో ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జడ్పీటిసి అభ్యర్థి విషయంలో జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.

**•భద్రాచలంకాంగ్రెస్ పార్టీ పార్టీఅడ్ హక్ కమిటీ ప్రకటన .**

జన సముద్రం న్యూస్ మార్చ్25 బ్యూరో చీఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



ఇటీవల కాలంలో భద్రాచలం లోని వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా పార్టీకి సంబంధం లేని, పార్టీ కానీ, బి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన వ్యక్తి నక్క ప్రసాద్ ఫోటోను,మా కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్ గారి ఫోటోను మా పార్టీకి మరియు మా ప్రమేయం లేకుండా ఒక ఛానల్లో జడ్పిటిసి అభ్యర్థి ఎవరు అంటూ ఓటింగ్ పెట్టటాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం.

ఎప్పుడో కేసులకు భయపడి, స్వలాభం కోసం కాంగ్రెస్ పార్టీని విడిచి బి.ఆర్.ఎస్ పార్టీలో చేరిన వ్యక్తిని కాంగ్రెస్ పార్టీలో జడ్పిటిసి అభ్యర్థిగా మీరు ఎలా నిర్ణయిస్తారు.....

కాంగ్రెస్ పార్టీలో జడ్పిటిసి అభ్యర్థిని నిర్ణయించేది హై కమాండ్, స్థానికంగా ఉన్నటువంటి అడ్ హక్ కమిటీ మరియు సీనియర్ నాయకత్వం మాత్రమే....

ఇలాంటి మతిస్థిమితం లేని ప్రచారాలు చేస్తూ నవ్వుల పాలు అవ్వద్దు అని, ఇలాంటి చర్యలకు మున్ముందు పాల్పడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని కాంగ్రెస్ పార్టీ భద్రాచలం అడ్ హక్ కమిటీ హెచ్చరించింది.

**ఈకార్యక్రమంలో.....**

భద్రాచలం అడ్ హక్ కమిటీ వైస్ చైర్మన్ సర్పంచ్ లిపూనెం కృష్ణ , అడ్ హక్ కమిటీ సభ్యులు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతరేల రవికుమార్, రత్నం రమాకాంత్ ,2వ వార్డ్ వార్డు మెంబర్ బంబోతుల రాజీవ్ ,భీమవరపు వెంకట్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, కాంగ్రెస్ నాయకులు పెద్దినేని శ్రీనివాస్, బండారు నాగేశ్వరావు , మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల. కోటేష్, బ్లక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బలుసు నాగసతీష్ ,ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఎడారి ప్రదీప్ , యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ చింతరేల అరుణ్ రాజ్,10వ వార్డు వార్డు మెంబర్ నిట్టా రాజు, 12వ వార్డు వార్డు మెంబర్ కారం దుర్గారావు,13వ వార్డు మెంబర్ తాటి ఉదయ్ కుమార్, సోషల్ మీడియా అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, మాజీ గ్రంథాల చైర్మన్ మామిడి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సుంకిరెడ్డి జన్మదిన వేడుకల్ .

జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.

అమనగల్ పట్టణంలోని .
ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులుడటాస్క్ -సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి .పుట్టినరోజు సందర్భంగా ఐక్యత ఆఫౌండేషన్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో ఘనంగా నిర్వహించారు.ప్రజాభిమానానికి ప్రతిరూపం సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.
నియోజకవర్గం వ్యాప్తంగా..
230కి పైగా గ్రామాల్లో ఘనంగా జన్మదిన వేడుకలు
నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలతో పాటు సుమారు 230కి పైగా గ్రామాల్లో ఫౌండేషన్ లబ్ధిదారులు,మద్దతుదారులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు..
ప్రధాన పట్టణాల్లో వాలంటీర్లు, యువత,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కటింగ్ కార్యక్రమాలు,సేవా కార్యక్రమాలు



చేపట్టారు, ఎక్కడ చూసినా ఉత్సాహభరిత వాతావరణంలో వేడుకలు జన్మదిన వేడుకలు.
సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. స్వయంగా హాజరు కాలేకపోయినా,
ఆయనపై ఉన్న విశ్వాసం,ఆయన చేస్తున్న సేవల పట్ల ఉన్న అభిమానంతో ప్రజలు స్వచ్ఛందంగా ఈ వేడుకలను నిర్వహించడం ఆయనకు నియోజకవర్గంలో పెరుగుతున్న ప్రజాభిమానానికి నిదర్శనం అని ఫౌండేషన్ సభ్యులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.
పలువురు నాయకులు,ప్రజలు మాట్లాడుతూ విద్య,వైద్యం,ఉపాధి రంగాల్లో ఐక్యత ఫౌండేషన్ చేస్తున్న నిర్మాణాత్మక సేవలు ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకొస్తున్నాయని పేర్కొన్నారు,
రాబోయే రోజుల్లో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు..

**ఈ కార్యక్రమాల్లో..**

ఆమనగల్ .వెల్దండ .కల్వకుర్తి మాడ్గుల.తలకోండపల్లి.
పట్టణ అధ్యక్షులు ,అప్పం శ్రీను,శివలింగం, కలే మల్లయ్య,సర్పంచ్ లు మండ్లి రాములు,రవి,ఉప సర్పంచ్ బుచ్చిరెడ్డి,మాజీ సర్పంచ్ లు శ్రీరాములు,నర్సింహ,సీనియర్ నాయకులు గాజుల శ్రీను,బొబ్బిలి,రాజశేఖర్,చందు,రాఘ్య,మస్న గిరి మల్లేష్,కండే సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చేయూత

జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.

ఆమనగల్లు మున్సిపల్ పరిధిలోని 5వ నవచైతన్య కాలనీకి చెందిన ఈర్లపల్లి యాదమ్మ.ఇంటి నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఉప్పల వెంకటేష్ చేయూతనందించారు. బుధవారం ఆ వార్డు కౌన్సిలర్,ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము. స్లాబ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాపిశెట్టి రాము మాట్లాడుతూ.. 5వ వార్డులోని పేదలను ఆదుకోవడమే లక్ష్యమని గూడు లేని నిరుపేదలకు చెందిన ఇండ్ల నిర్మాణానికి తన సహకారం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వస్పుల సాయిలు, జంతుక కిరణ్, మాజీ ఎంపీటీసీ చలిచీమల యాదమ్మ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మల్లేష్, శ్రీను నాయక్, ఆనంద్ తదితరులు ఉన్నారు.



# సింగరేణి కార్మికుడు రాము ఔదార్యం..

**•కుమార్తె జోషిక జన్మదిన వేడుకలు సందర్భంగా అశ్వాపురం ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమానికి పదివేల రూపాయల విలువ గల క్వింటా బియ్యం నిత్యాసర వస్తువుల అందజేత .**

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:



సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా పీకే ఓసి 2 లో ఈపి ఆపరేటర్ గా పనిచేస్తున్న మడ్డి రాము దివ్య దంపతులకు కుమార్తె జోషిక జన్మదిన వేడుకలు అశ్వాపురం ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమంలో ఘనంగా జరుపుకున్నారు. తన పుట్టినరోజు వేడుకలు సందర్భంగా వృద్ధులకు సహాయం చేయాలనే తమ కుమార్తె జోషిక అభ్యర్థన మేరకు తల్లిదండ్రులు పదివేల రూపాయలు విలువగల క్వింటా బియ్యం నిత్యాసర వస్తువులు వృద్ధాశ్రమానికి అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. చిన్నారి కీ అందరూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి సేవా సమితి సభ్యులు యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ వృద్ధాశ్రమం నిర్వహణ అనేది వ్యయ ప్రయాసలతో కూడుకున్నదని దాతల సహకారంతో విజయవంతంగా నడిపిస్తున్న షేక్ షహనాజ్ మేహరాజ్ దంపతులను ఆయన అభినందించారు. వేసవి నేపథ్యంలో వృద్ధులు తగు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఉద్యోగి షేక్ గఫూర్, బంధు వులు ఎం సత్యం, సాంబ లక్ష్మి, వృద్ధాశ్రమం నిర్వాహకులు షేక్ షహనాజ్, మేహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్కింగ్ చేసిన వాహనాలను దగ్ధం చేసిన దుండగులు..

**•పూర్తిగా దగ్ధమైన టీవీఎస్ ఎక్సెల్ వాహనాలు**

ఎల్కతుర్తి, మార్చి 25(జనసముద్రం)



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఇందిరానగర్ గ్రామ సమీపంలో ఉన్న ముల్కనూర్‌కు చెందిన డాక్టర్ సుధాకర్ ఫామ్ హౌస్‌లో పార్కింగ్ చేసిన రెండు టీవీఎస్ ఎక్సెల్ వాహనాలను గుర్తు తెలియని దుండగులు మంగళవారం అర్ధరాత్రి సమయంలో దగ్ధం చేశారు. ఈ ఘటనలో వాహనాలు పూర్తిగా కాలిపోయాయి. ఈ దుశ్చర్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. డాక్టర్ సుధాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి,





**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 25, 2026:

మంచిర్యాలజిల్లా కేంద్రంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో కొనసాగుతున్న మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఇందులో భాగంగా మంచిర్యాల జిల్లాలోని మహిళా సమాఖ్యల కొరకు చేపట్టిన ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దశ దిన ఖర్మల ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం. అందచేసిన మున్నూరుకాపు సంఘం.

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:



అశ్వాపురం మండల పరిధిలోని మొండికుంట గ్రామపంచాయతీకి చెందిన సంగు కిరణ్ ప్రైవేట్ ఎలక్ట్రిషన్ గా పనిచేస్తూ బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి మృతి చెందినారు . వారి దశ దిన ఖర్చుల నిమిత్తం గాను అశ్వాపురం మండల మున్నూరు కాపు సంఘం తరపున ఈరోజు 11,500 రూపాయల ఆర్థిక సహాయం ను వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షుడు కమటం వెంకటేశ్వరరావు,యువజన సంఘం మండల అధ్యక్షుడు పర్వత నరేష్ ,సభ్యులు మామిడి శ్రీను ,బచూ వెంకటరమణ,తోట వేణు, దండి రాములు మరియు తదితరులు పాల్గొన్నారు

## నక్క రాజ్ గోపాల్ దశాదిన కర్మ కార్యక్రమంలో కల్వకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

కల్వకుర్తి జనసముద్రం న్యూస్ మార్చ్ 25



మున్సిపల్ మాజీ చైర్మన్ లు ఎడమ సత్యం శ్రీశైలం కాటన్ మిల్ అధ్యక్షులు సూర్యప్రకాష్ బిఆర్ఎస్ అధ్యక్షులు భవన్లో మధు మాజీ కౌన్సిలర్ బోజిరెడ్డి బిఆర్ఎస్ నాయకులు బండారి శ్రీనివాసులు భీమ్లా నాయక్ బుష్పాకుల రామకృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు లాలు యాదవ్ మరియు రుక్య యాదవ్ కొమ్మ శ్రీనివాస్ యాదవ్ సైదులు యాదవ్ వంగూరు శ్రీశైలం యాదవ్ ఈ కార్యక్రమంలో కల్వకుర్తికి సంబంధించిన నాయకులు ప్రముఖులు పాల్గొనడం జరిగింది

# అశ్వాపురంలో అక్రమ ఇటుక బట్టీల దందా...

- అధికార యంత్రాంగం మౌనం!
- ఫారెస్ట్ భూములపై 19 ఎకరాల్లో అక్రమ ఆక్రమణలు
- అనుమతులు లేకుండానే సాగుతున్న ఇటుక వ్యాపారం
- ఫిర్యాదులు వెల్లువెత్తినా చర్యలు శూన్యం
- భూములను రక్షించాలంటూ ప్రజల డిమాండ్

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో అక్రమ ఇటుక బట్టీల వ్యవహారం రోజురోజుకూ తీవ్రమవుతోంది. ఫారెస్ట్ భూములను ఆక్రమించి అనుమతులు లేకుండానే ఇటుక బట్టీలను నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంపై ఇప్పటికే అనేక వార్తా కథనాలు ప్రచురితమైనప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం




స్పందించకపోవడం విమర్శలకు దారి తీస్తోంది. మండలంలోని కొన్ని ప్రాంతాల్లో బిజీ కొత్తూరు, కురువ పెల్లి కొత్తూరు, తుమ్మలచెరువు, సీతారామపురం, ప్రాంతంలో సుమారు 19 ఎకరాల ఫారెస్ట్ భూమి ఆక్రమణకు గురైందని సమాచారం. 2018లో అప్పటి రెవెన్యూ అధికారుల అనుమతుల పేరుతో ఈ భూములను ఆక్రమించుకుని ఇటుక బట్టీలను నడుపుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అయితే ఇటుక బట్టీల నిర్వహణకు అవసరమైన నాన్-అగ్రికల్చర్ ల్యాండ్ అనుమతులు,నాల (వాల్టా) అనుమతులు తీసుకోలేదని తెలుస్తోంది. ఇదే విషయంపై ఫారెస్ట్ రేంజ్ అధికారిని వివరణ కోరగా, అశ్వాపురంలోని ఇటుక బట్టీలకు అనుమతులు లేని మాట వాస్తవమే..

ఫారెస్ట్ భూములు రెవెన్యూ శాఖకు వెళ్లిన కారణంగా ప్రస్తుతం చర్యలు తీసుకోవడంలో ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. రెవెన్యూ శాఖ తిరిగి ఆ భూములను ఫారెస్ట్ శాఖకు అప్పగిస్తే వెంటనే అక్రమ ఇటుక బట్టీలను తొలగించి, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని చెప్పారు. ఇటుక బట్టీల కారణంగా పర్యావరణానికి నష్టం వాటిల్లుతోందని, అడవులు నాశనం అవుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఈ వ్యవహారంపై ఇప్పటికే అనేక ఫిర్యాదులు, నివేదికలు అధికారులకు అందినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అక్రమ ఆక్రమణలకు గురైన ఫారెస్ట్ భూములను తక్షణమే రక్షించి, అనుమతులు లేని ఇటుక బట్టీలను మూసివేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఒకే అధికారి రెండు బాధ్యతలు,





- మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ), మంచిర్యాల ఆర్డీవో గా బాధ్యతల నిర్వహణ,,
- ఐఏఎస్ స్థాయి అధికారి స్థానంలో , ఆర్డీఓ స్థాయి అధికారికి బాధ్యతల అప్పగింత,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 25:**
మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ), మంచిర్యాల ఆర్డీవో గా గూడూరి శ్రీనివాసరావు విధులు నిర్వహిస్తున్నారు, గత కొంతకాలం వరకు మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూగా కొనసాగుతున్న పి. చంద్రయ్య (ఐఏఎస్) ను,మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక) సంస్థల కు బదిలీ చేసి మంచిర్యాల ఆర్డీవో గా విధులు నిర్వహిస్తున్న గూడూరి శ్రీనివాసరావుకు బాధ్యతలు అప్పజెప్పడంతో రెండు బాధ్యతలు నిర్వహిస్తున్నారు, ముఖ్యంగా ప్రజలు రెవెన్యూ సమస్యల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటారు, ఆర్డీవో స్థాయిలో అనేక పనులు చేయవలసి ఉంటుంది, అలాంటి ముఖ్యమైనటువంటి అధికారి స్థానాన్ని, అదనపు బాధ్యతలు అప్పజెప్పడంతో కార్యాలయంలో అనేక పనులు పెండింగ్ పడే అవకాశం ఉంటుందని, వెంటనే పూర్తిస్థాయి అధికారులను నియమించి ప్రజలకు అందుబాటులోకి ప్రభుత్వ సేవలను తీసుకురావాలని ప్రజలు కోరుచున్నారు

## తుర్కలపల్లి గ్రామంలో మాజీ డిప్యూటీ సర్పంచ్ విజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ మార్చ్ 25**
జన్మదిన వేడుకలు ఐక్యత ఆఫౌండేషన్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో తుర్కలపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పుట్టినరోజు వేడుకలను తుర్కలపల్లి గ్రామంలో ఘనంగా చేపట్టారు పుట్టినరోజు వేడుకల్లో పలువురు



నాయకులు,ప్రజలు మాట్లాడుతూ విద్య,వైద్యం,ఉపాధి రంగాల్లో ఐక్యత ఫౌండేషన్ చేస్తున్న నిర్మాణాత్మక సేవలు ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకొస్తున్నాయని పేర్కొన్నారు,

లికల్వకుర్తి మండలం తుర్కలపల్లి గ్రామంలో మాజీ డిప్యూటీ సర్పంచ్ విజేందర్ రెడ్డి, మట్ట కృష్ణయ్య గౌడ్ పుట్ట సైదులు వీరపాకుల చిన్నయ్య వీరపాకుల పెద్ద వెంకటయ్య కొంగండ్ల జంగమయ్య బన్నీ రాజు పరశురాములు మాసయ్య పవన్ కొంగండ్ల లింగం తదితరులు పాల్గొన్నారు

# అశ్వాపురంలో ఇసుక "జీరో దందా" జోరుగా? - - ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం ఆరోపణల






- గిరిజన ఇసుక సొసైటీల ర్యాంపుల నుంచి అక్రమ రవాణా...
- గిరిజనేతరుల జేబుల్లోకి అక్రమంగా ఖజానా
- కెనాల్ మార్గంలో కాటా పెట్టడం అనుమానాస్పదం

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**
అశ్వాపురం మండలంలో ప్రభుత్వ అనుమతులతో నడుస్తున్న గిరిజన ఇసుక సొసైటీల కార్యకలాపాలపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా రామ్‌నగర్, బట్టీల గుంపు ప్రాంతాల్లోని ఇసుక ర్యాంపుల వద్ద "జీరో దందా" జోరుగా సాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

గోదావరి నది పరివాహక ప్రాంతాల నుంచి ఇసుకను లోడ్ చేసుకున్న లారీలు, నిబంధనలకు విరుద్ధంగా సీతారామ ప్రాజెక్టు కెనాల్ మార్గంలో సుమారు 15 కిలోమీటర్ల దూరం ప్రయాణించి, హైవే సమీపంలోని సీతారాంపురం వద్ద ఉన్న వెయ్ బ్రిడ్జ్ వద్ద కాటా వేయడం పలు అనుమానాలకు తావిస్తోంది.

నియమాల ప్రకారం ఇసుక లోడింగ్ అనంతరం సమీపంలోని స్టాక్ పాయింట్ వద్దనే వెయ్ బ్రిడ్జ్ ద్వారా కొలతలు జరగాలి. కానీ, ఈ ప్రాంతంలో మాత్రం లారీలు మధ్యలోనే మార్గం మళ్లించి దూర ప్రాంతంలో కాటా వేయడం వల్ల అక్రమ రవాణా జరుగుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

స్థానికుల మాటల్లో, టీజీఎండీసీ పర్యవేక్షణ లోపం కారణంగా లారీలు మధ్యలోనే మార్గం మార్చి, వేబిల్లులు లేకుండా ఇసుకను తరలిస్తున్నాయని తెలుస్తోంది. ఈ విధంగా "జీరో దందా" ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి భారీగా ఆదాయం నష్టం కలుగుతోందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇసుక ర్యాంపుల వద్ద సరైన తనిఖీలు లేకపోవడం, రవాణా మార్గాల్లో నియంత్రణ లేకపోవడం వల్ల రైసింగ్ కాంట్రాక్టర్లు చాకచక్యంగా అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు గుప్పుమంటున్నాయి.

రాత్రి వేళలో ఇసుక జీరో దందా జోరుగా నడుస్తుందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు

**స్థానికుల డిమాండ్:**
ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, టీజీఎండీసీ మరియు మైనింగ్ శాఖ పర్యవేక్షణను కట్టుదిట్టం చేసి "జీరో దందా"పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి 35వ వార్షికోత్సవ మహోత్సవం వడ్డేపల్లి రాజేశ్వరరావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 26**
కూకట్‌పల్లి వివేకానంద నగర్ కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీవారి 35వ వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తి శ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కోసూరి రామకృష్ణమాచార్యుల వారిచే స్వామివారి శాంతి కళ్యాణ మహోత్సవం ఎంతో వైభవోపేతంగా, వైదిక మంత్రోచ్చరణల మధ్య ఘనంగా జరిగింది. ఈ పవిత్ర కళ్యాణోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు (వివేకానంద నగర్ కాలనీ అధ్యక్షులు) వడ్డేపల్లి రాజేశ్వరరావు యామిని దంపతులు పాల్గొని, దివ్య కార్యాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించుట ద్వారా స్వామివారి కృపాకటాక్షాలకు



పాత్రులైనారు. స్వామివారి కళ్యాణం అనంతరం నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని, స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "ప్రతి ఏడాది భక్తుల అచంచల విశ్వాసంతో, సేవాభావంతో నిర్వహించే ఈ బ్రహ్మోత్సవాలు మన సమాజానికి ఆధ్యాత్మిక శాంతి, ఐక్యత సత్సంకల్పాలను పంచుతున్నాయి. ఆలయ కమిటీ శ్రద్ధ, సేవాదారుల నిబద్ధత, భక్తుల అనురాగం స్వామివారి ఆశీర్వాదంతో ప్రతి ఇంటిలో సంతోషం, ఆరోగ్యం, అభ్యుదయం నెలకొనాలి" అని ఆకాంక్షించారు.

అలాగే, కార్యక్రమాన్ని విజయం వైపు నడిపిన ఆలయ కమిటీ సభ్యులు మరియు సేవాదారులను అభినందిస్తూ, "ఇలాంటి పవిత్ర బ్రహ్మోత్సవాలు మరింత వైభవంగా, తరతరాలకు చిరస్మరణీయంగా ప్రతి సంవత్సరం నిర్వహించబడాలని మనసారా కోరుకుంటున్నాను" అని వారిని అభినందించారు.

## పీజేటీఏయూ లో మహిళలకు 'లెదర్ హ్యాండిక్రాఫ్ట్' శిక్షణా కార్యక్రమం విజయవంతం

**మల్కాజిగిరి, జనసముద్రం న్యూస్ మార్చ్ 25:**
హైదరాబాద్‌లోని కేంద్ర ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం మరియు తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సంయుక్త సహకారంతో, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం (పీజేటీఏయూ) లో నిర్వహించిన 'లెదర్ ఆధారిత హ్యాండిక్రాఫ్ట్ ఉత్పత్తుల్లో నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం' బుధవారంతో విజయవంతంగా ముగిసింది. ఈ శిక్షణా కార్యక్రమం మార్చి 14 నుండి మార్చి 25, 2026 వరకు మొత్తం 12 రోజుల పాటు కమ్యూనిటీ సైన్స్ కాలేజీ రిసోర్స్ మేనేజ్‌మెంట్ మరియు కన్స్యూమర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో



నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ మరియు ఎస్టీ సముదాయాలకు చెందిన సుమారు 40 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలకు సామాజిక, ఆర్థిక అభివృద్ధితో పాటు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రధాన లక్ష్యంగా చేపట్టబడింది. బుధవారం జరిగిన ముగింపు కార్యక్రమానికి కాలేజ్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్ అసోసియేట్ డీన్ డాక్టర్ వి. విజయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై, గ్రామీణ మహిళల సాధికారతకు ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతో కీలకమని తెలిపారు. 12 రోజుల శిక్షణలో పాల్గొన్న మహిళలు వివిధ రకాల లెదర్ బ్యాగులు, స్టైలిష్ పర్సులు మరియు ఇతర హ్యాండిక్రాఫ్ట్ ఉత్పత్తుల తయారీలో ప్రాక్టికల్ నైపుణ్యాలను అభ్యసించారు. ఈ కార్యక్రమాన్ని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఇ. శిరిన్ హిమ బిందు కో-ఆర్డినేటర్‌గా సమన్వయం చేసి విజయవంతంగా నిర్వహించారు. శిక్షణ పొందిన మహిళలు ఇప్పుడు స్వతంత్రంగా లెదర్ ఉత్పత్తులను తయారు చేస్తూ స్వయం ఉపాధి పొందే స్థాయికి చేరుకోవడం ఈ కార్యక్రమం విజయాన్ని ప్రతిబింబిస్తోంది.

## తుర్కలపల్లి గ్రామంలో సర్పంచ్ వంగూరి లత శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ మార్చ్ 25**
జన్మదిన వేడుకలు ఐక్యత ఆఫౌండేషన్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో తుర్కలపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పుట్టినరోజు వేడుకలను తుర్కలపల్లి గ్రామంలో ఘనంగా చేపట్టారు పుట్టినరోజు వేడుకల్లో

పలువురు నాయకులు,ప్రజలు మాట్లాడుతూ విద్య,వైద్యం,ఉపాధి రంగాల్లో ఐక్యత ఫౌండేషన్ చేస్తున్న నిర్మాణాత్మక సేవలు ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకొస్తున్నాయని పేర్కొన్నారు,



లికల్వకుర్తి మండలం తుర్కలపల్లి గ్రామ సర్పంచ్ వంగూరి లత శేఖర్ రెడ్డి మాజీ డిప్యూటీ సర్పంచ్ విజేందర్ రెడ్డి, మట్ట కృష్ణయ్య గౌడ్ పుట్ట సైదులు వీరపాకుల చిన్నయ్య వీరపాకుల పెద్ద వెంకటయ్య కొంగండ్ల జంగమయ్య బన్నీ రాజు పరశురాములు మాసయ్య పవన్ కొంగండ్ల లింగం తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**వెల్దండ, మార్చి,26(జనసముద్రం న్యూస్)**
ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చేర్కూర్ గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యుడు మహేష్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం ఐక్యత ఫౌండేషన్ సభ్యులు మహేష్ మాట్లాడుతూ విద్యా,వైద్యం,ఉపాధి రంగాలలో ఐక్యత ఫౌండేషన్ చేస్తున్న నిర్మాణాత్మక సేవలో ప్రజల జీవితాలలో సానుకూల మార్పు తీసుకొస్తున్నాయని పేర్కొన్నారు, రాబోయే రోజులలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని ఆశ భావం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శశికాంత్, ఎండి హుస్సేన్, సందీప్, శివ, రాకేష్, సాయి, తదితరులు పాల్గొన్నారు



# స్వయం ఉపాధితోనే భవిష్యత్‌కు బలమైన పునాది ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి...

### షాద్‌నగర్‌లో ఆర్వీ డ్రింకింగ్ వాటర్ బాటిల్ షాప్ ప్రారంభం ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురుచూడకుండా స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి సూచించారు. స్వయం ఉపాధి భవిష్యత్‌కు బలమైన పునాది అని ఆయన పేర్కొన్నారు. షాద్‌నగర్ పట్టణంలోని పరిగి రోడ్డులో కమ్మదానం గ్రామానికి చెందిన రాజేందర్, రవీందర్ ఏర్పాటు చేసిన ఆర్వీ డ్రింకింగ్ వాటర్ బాటిల్ షాప్‌ను ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత తమ నైపుణ్యాలను పెంపొందించుకుని స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని సూచించారు. అలాగే ఇలాంటి వ్యాపారాలు




## ధురంధర్ -2 కలెక్షన్ల సునామీ

బాలీవుడ్ స్టార్ రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో, ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్: ది రివెంజ్' బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని నమోదు చేస్తోంది. విడుదలైన తొలి రోజు నుంచే ఈ సినిమా కలెక్షన్ల సునామీ సృష్టిస్తూ, రికార్డులను తిరగరాస్తోంది. ట్రేడ్ వర్గాల లెక్కల ప్రకారం, కేవలం ఆరు రోజుల్లోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. **919** కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించడం విశేషం. ఇందులో ఇండియాలోనే రూ. **695** కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లు నమోదు చేయడం సినిమా దూకుడుకు నిదర్శనం. వీక్‌డేస్‌లో కూడా కలెక్షన్లు ఏ మాత్రం తగ్గడం లేదు. ఐదో రోజు రూ. **65** కోట్లు, ఆరవ రోజు రూ. **56** కోట్లకు పైగా నెట్ కలెక్షన్లు రాబట్టింది. ఇక ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా 'ధురంధర్ 2' దూసుకుపోతోంది. ఇప్పటికే రూ. **200** కోట్ల మార్క్‌ను దాటేసి, గ్లోబల్ స్థాయిలో భారీ వసూళ్లను అందుకుంటోంది.

ఈ వేగాన్ని చూస్తుంటే, కేవలం వారం రోజుల్లోనే రూ. 1000 కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయం అని సినీ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అదే జరిగితే అత్యధిక వేగంగా వారం రోజుల్లోనే వెయ్యి కోట్లు రాబట్టిన చిత్రంగా సరికొత్త రికార్డ్ క్రియేట్ చేయనుంది ధురంధర్ 2. సుమారు నాలుగు గంటల భారీ రన్‌టైమ్ ఉన్నప్పటికీ, ప్రేక్షకులు ఈ సినిమాను ఆదరించడం విశేషం. మొదటి భాగం సుమారు రూ. 1400 కోట్ల వసూళ్లు సాధించిన నేపథ్యంలో, 'ధురంధర్ 2' రూ. 2000 కోట్ల మార్క్‌ను అందుకునే అవకాశముందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. బాలీవుడ్‌లో హిట్ సినిమాలకు లాంగ్ రన్ ఉండటం ఈ అంచనాలకు బలం ఇస్తోంది. ఈ చిత్రంలో రణ్‌వీర్ సింగ్ తన పవర్‌ఫుల్ యాక్షన్‌తో ప్రేక్షకులను ఆకట్టుకోగా, అర్జున్ రాంపాల్, సంజయ్ దత్, ఆర్. మాధవన్ వంటి స్టార్ నటులు కీలక పాత్రల్లో మెప్పించారు. మొత్తానికి 'ధురంధర్ 2' భారతీయ సినీ చరిత్రలో కొత్త రికార్డులను సృష్టించే దిశగా దూసుకెళ్తోంది.

### హైదరాబాద్‌లో వారణాసి నిర్మాణం

## రాజమౌళి మూవీ కోసం భారీ సెట్టింగ్









రాజమౌళి అంటేనే ప్రతి విషయంలోనూ ఎంత అదనపు శ్రద్ధ తీసుకుంటారో తెలిసిందే. ఇక సెట్స్‌పై ఆయన విజన్ మరింత ప్రత్యేకం. తాజాగా వైరలవుతోన్న వారణాసి సెట్ ఇమేజ్‌లు మరోసారి జక్కన్న పనితీరును చాటిచెబుతున్నాయి. రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా రానున్న చిత్రం 'వారణాసి'. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీప్రియులు దీనికోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దీంతో దీనికి సంబంధించిన చిన్న అప్‌డేట్ కూడా క్షణాల్లో వైరల్ అవుతోంది. తాజాగా ఈ సినిమా కోసం వేస్తోన్న సెట్ ఇమేజ్‌లు వైరల్‌గా మారాయి. ఈ సినిమా కాశీ నేపథ్యంలో సాగే విషయమని తెలిసిందే. దీంతో కాశీ నగరాన్ని తలపించేలా సెట్‌ను నిర్మిస్తున్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని పురాతన నగరం వారణాసిని అచ్చుగుద్దినట్లు చూపించేలా దాదాపు **700** మీ **400** అడుగుల విస్తీర్ణంలో ఈ భారీ సెట్‌ను నిర్మించారు. వారణాసిలోని ప్రతి వీధి, ప్రతి కట్టడాన్ని తలపించేలా దీన్ని రూపొందిస్తున్నారు. వేల సంఖ్యలో రిఫరెన్స్ చిత్రాలను, కచ్చితమైన కొలతలను వాడినట్లు చిత్ర బృందం పేర్కొంది. ఇక ఈ సెట్‌లో రత్నేశ్వర్ మహాదేవ్ ఆలయం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందట. దీని గోపురం వంపు తిరిగి ఉంటుందని ఈ సెట్‌లో ఆ ఆలయాన్ని కూడా అదే కోణంలో, అదే ఎత్తులో రూపొందిస్తున్నట్లు సమాచారం. నిర్మాణ సమయంలో ఏ చిన్న అలంకరణను, శిల్పకళలను మిస్ కాకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా కథ త్రేతాయుగం నుంచి **2027** వరకూ సాగనున్నట్లు తెలుస్తోంది. దీనికి అనుగుణంగా వారణాసి నగరం కాలక్రమేణా ఎలా మారిందో చూపించడానికి సెట్‌లో ప్రత్యేక మార్పులు చేస్తున్నారు. అప్పటి కట్టడాల నంచి నేటి ఆధునిక కాలం వరకు ప్రతీది ప్రత్యేక శ్రద్ధతో నిర్మిస్తున్నట్లు తాజాగా టీమ్ పంచుకున్న ఫొటోలు చూస్తే అర్థమవుతుంది. వారణాసిలోని గంగా నది తీరం, అక్కడి పురాతన కట్టడాలను తలపించేలా హైదరాబాద్‌లో ఒక భారీ సెట్‌ను రాజమౌళి నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. రాజమౌళి తన సినిమాల్లో లొకేషన్లకు ఇచ్చే ప్రాధాన్యత గురించి అందరికీ తెలిసిందే. ఈ సినిమాలో ఒక కీలకమైన సన్నివేశం వారణాసి నేపథ్యంలో సాగుతుందని, అందుకే ఈ భారీ సెట్ పనులు జరుగుతున్నాయని సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. మహేష్ బాబు ఈ సినిమాలో ఒక సాహసికుడిగా కనిపించబోతున్నారు. గ్లోబ్ ట్రాటింగ్ నేపథ్యంలో సాగే ఈ కథలో భారతీయ సంస్కృతిని ప్రతిబింబించేలా వారణాసి వంటి పుణ్యక్షేత్రాలను కూడా జోడించడం రాజమౌళి మార్క్ అని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ చిత్రాలలోని గ్రాండియర్ చూస్తుంటే, రాజమౌళి మరోసారి ఇండియన్ సినిమా స్థాయిని ప్రపంచ దేశాలకు చాటిచెప్పేలా ప్లాన్ చేస్తున్నట్లు అర్థమవుతోంది. ప్రస్తుతం మహేష్ బాబు తన మేకోవర్ కోసం కఠినమైన శిక్షణ తీసుకుంటున్నారు. పొడవాటి జుట్టు, గడ్డంతో ఆయన కనిపిస్తున్న లుక్స్ ఇప్పటికే వైరల్ అయ్యాయి. ఐమ్యాక్స్ వెర్షన్‌లోనూ రూపొందుతున్న ఈ సినిమా **2027** వేసవిలో విడుదల కానుంది. ఈ చిత్రాన్ని **120** దేశాల్లో రిలీజ్ చేయాలని రాజమౌళి ఎ÷-లాన్ చేస్తున్నారు. మహేశ్ బాబుకి జోడీగా ప్రియాంక చోప్రా నటిస్తోన్న ఈ చిత్రంలో విలన్‌గా మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కనిపించనున్న విషయం తెలిసిందే.

## పెద్ది షూటింగ్‌లో రామ్‌చరణ్‌కు స్వల్ప గాయం

### భయమేమీ లేదని వెల్లడించిన చిత్రబృదందం

### - త్వరగా కోరుకోవాలని పవన్ ఆకాంక్ష





మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం బుచ్చిబాబు సానా దర్శకత్వంలో 'పెద్ది' చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఏప్రిల్ **30**న ఈ చిత్రం విడుదల కానుండగా.. వీలైనంత త్వరగా షూటింగ్ ఫినిష్ చేసేలా దూసుకుపోతోంది చిత్ర యూనిట్. ప్రజెంట్ హైదరాబాద్‌లో చిత్రీకరణ జరుగుతోంది. అయితే, ఈ చిత్రానికి సంబంధించిన ఒక కీలకమైన యాక్షన్ సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్న సమయంలో రామ్ చరణ్‌కు గాయం అయినట్టుగా తెలుస్తోంది. ఆయన కంటి సమీపంలో స్వల్ప గాయం అయిందని సమాచారం. ఈ వార్త తెలియగానే అభిమానులు కాస్త ఆందోళన చెందినప్పటికీ, ఇది చాలా చిన్న గాయమని, అభిమానులు భయపడాల్సిన అవసరం లేదని చిత్ర యూనిట్ వర్గాలు తెలిపాయి. అయితే, కంటికి సంబంధించిన గాయం కావడంతో జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచించారు. అలాగే.. రెండు రోజుల పాటు పూర్తి విశ్రాంతి అవసరమని డాక్టర్లు సలహా ఇచ్చారు. దీంతో.. రెండు రోజుల రెస్ట్ తర్వాత తిరిగి రామ్ చరణ్ పెద్ది సెట్స్‌లో జాయిన్ అవనున్నారు. ఈ షెడ్యూల్ అయిపోయిన తర్వాత.. తదుపరి షెడ్యూల్‌లో ఒక స్పెషల్ సాంగ్ చిత్రీకరణలో పాల్గొననున్నారు. ఇక్కడితో షూటింగ్ దాదాపుగా కంప్లీట్ అయినట్టే. మరోవైపు, ఈ శుక్రవారం మార్చి **27**న రామ్ చరణ్ పుట్టినరోజు కావడంతో మెగా సెలబ్రేషన్స్‌కు సిద్ధమవుతున్నారు అభిమానులు. ఆరోజు పెద్ది టీజర్ లేదా గ్లింప్స్ విడుదలయ్యే అవకాశం ఉంది. ఇలాంటి సమయంలో చరణ్‌కు గాయం అనే వార్త మెగాభిమానులను కాస్త టెన్షన్‌కు గురి చేసినట్లైంది. తమ అభిమాన హీరో త్వరగా కోలుకోవాలని సోషల్ మీడియా వేదికగా కోరుకుంటున్నారు అభిమానులు. ఈ క్రమంలోనే తాజాగా రామ్ చరణ్ గాయం మీద  పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, స్పందించారు. ఈ మేరకు మీడియాకు సమాచారం అందించారు. త్వరగా రామ్ చరణ్ కోలుకోవాలని పవన్ కళ్యాణ్ ఆకాంక్షిస్తున్నట్లుగా పవన్ కళ్యాణ్ టీం ఒక మెసేజ్ షేర్ చేసింది. అయితే ఇప్పటివరకు రామ్ చరణ్ కి గాయాలు అయినట్లుగా 'పెద్ది' టీం కానీ, రామ్ చరణ్ టీం కానీ ప్రకటించలేదు. కానీ పవన్ కళ్యాణ్ స్పందించడంతో, ఈ వార్త కన్ఫామ్ అయినట్లయింది.



## దర్శకులు అలా రాయడమే గొప్ప పురస్కారం

దర్శకులు మిమ్మల్ని దృష్టిలో పెట్టుకుని స్క్రిప్ట్‌లు రాశామని చెప్పడమే అతి పెద్ద అవార్డు అంటోంది కథానాయిక మృణాల్ ఠాకూర్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె హిందీ చిత్రసీమ వెలుపల గుర్తింపు పొందడం గురించి పలు ఆసక్తికరమైన సంగతుల్ని పంచుకుంది. "చిత్రపరిశ్రమలో నేను ఒక్కో మెట్టు ఎక్కుతూ వస్తున్నాను. బహుశా ఇండస్ట్రీ తొలినాళ్లలో నటన పరంగా నేను రెడీగా లేనేమో. కానీ, ఇప్పుడు నేను పూర్తిగా సిద్ధంగా ఉన్నాను. మిమ్మల్ని దృష్టిలో పెట్టుకుని స్క్రిప్ట్ రాశామని దర్శకులు చెప్పడమే నాకు దక్కిన అతిపెద్ద పురస్కారం. నిజమే నేను చేసిన మొదటి తెలుగు సినిమా 'సీతారామం' బ్లాక్ బస్టర్ అయింది. దాంతో నటిగా నాకు దక్షిణాదిలో మంచి గుర్తింపు దొరికింది. ఆ విధంగానే ప్రంపంచవ్యాప్తంగా ఆదరణ పొందాను. ఇప్పుడు నేను చేస్తున్న 'డెకాయిట్' చిత్రాన్ని తెలుగు, హిందీలో తెరకెక్కిస్తున్నారు. ముందుగా సన్నివేశాల్ని హిందీలో రిహార్సల్ చేయాలనుకునేదాన్ని. ఇప్పుడీ విషయంలో కొంచెం మెరుగుపడ్డాన"ని చెప్పుకొచ్చింది. త్వరలోనే 'డెకాయిట్' చిత్రంలో అడివి శేష్ సరసన తెరపై సందడి చేయడానికి సన్నద్ధమవుతుంది మృణాల్.





## సర్కే చునార్ తేరీ సర్కేలో అశ్లీలం తెలియదు

### దర్శకుడు ప్రేమ్ స్పందన

ప్రేమ్ దర్శకత్వంలో రాబోతున్న 'కేడీ: ది డెవిల్' సినిమాలోని 'సర్కే చునార్ తేరీ సర్కే' పాట వివాదాస్పదమైన విషయం తెలిసిందే.అన్ని వేదికల్లోనూ ఈ పాటను తొలగించేలా చర్యలు తీసుకోవాలని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) అధికారులను ఆదేశించింది. తాజాగా ఈ పాట వివాదంపై దర్శకుడు ప్రేమ్ స్పందించారు. తనకు కూడా ఆ హిందీ పాట లిరిక్స్ అర్థం తెలియదని అన్నారు.'ఈ పాట ఐదు భాషల్లో విడుదలైంది. కన్నడలో లిరిక్స్ నేను రాశా. హిందీపై నాకు పట్టులేదు. అందుకే వాటి అర్థం తెలియదు. ప్రస్తుతం దేశంలో ఎన్నో సమస్యలు ఉన్నాయి. ఒకవైపు యుద్ధం, మరోవైపు గ్యాస్ కొరత.. ఇలాంటి వాటి గురించి చర్చించుకుందాం. అంతేగానీ, ఈ పాట లిరిక్స్‌ను వివాదం చేయాల్సిన అవసరం లేదు' అని అన్నారు. ఇక ఉద్దేశపూర్వకంగానే దీన్ని వివాదం చేస్తున్నారంటూ వస్తోన్న వార్తలను ప్రేమ్ ఖండించారు. తాను వివాదాలకు దూరంగా ఉంటానన్నారు. ఇది ఎమోషనల్ మూవీ అని.. ఇందులో ఆ పాట కేవలం పార్టీలో భాగంగా సరదాగా ఉంటుందని చెప్పారు.ఇటీవల ఈ అంశంపై ప్రేమ్ భార్య రక్షిత కూడా స్పందించిన విషయం తెలిసిందే. గతంలో 'పీలింగ్స్', 'డ్రీమమ్ వేకపమ్', 'చోళీ కే పీచే' వంటి వందలాది పాటలు వచ్చినప్పుడు అందరికీ అవి సాధారణంగానే అనిపించాయని.. ఇప్పుడెందుకు ఈ పాట విషయంలో ఇలా చేస్తున్నారని అసహనం వ్యక్తంచేశారు. ధ్రువ్ సర్జా కథానాయకుడిగా నటించిన ఈ మూవీలో నోరా ఫతేహి, సంజయ్‌దత్ కీలక పాత్రలు పోషించారు. ఏప్రిల్ **30**న ఈ సినిమా విడుదల కానుంది.

# డి-82 కేఎల్ఐ కాలువపై వంతెన నిర్మించాలి.



వెల్దండ, మార్చి,26(జనసముద్రం న్యూస్)

మండల పరిధిలోని లక్ష్మీపురం రైతులు బుధవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి వెల్దండ గ్రామ పంచాయతీ సర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో కేఎల్ఐ కాలువపై కల్వర్టు నిర్మాణానికి వినతి పత్రం అందించారు,అనంతరం సర్పంచి మాట్లాడుతూ కాలువ పై వంతెన నిర్మాణానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని తెలిపారు,రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎమ్మెల్యే చూస్తానని హామీ ఇచ్చారని అన్నారు. కార్యక్రమంలో రైతులు రేవల్లి రంగయ్య, బొక్కల శ్రీనివాస్ , మిరియాల యాదయ్య, కాళ్ల బాలస్వామి, ఏకుల వెంకటేష్ ,బొక్కల లక్ష్మయ్య, జంగిలి బలరాం, జంగిలి రవి,వెంకటేష్ , యాదయ్య, శేఖర్ , శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి ఎంపీడీవో కార్యాలయంలో త్రైత శకం కాలసూచిక ఆవిష్కరణ

- త్రైత శకం కాలసూచికను ఆవిష్కరించిన ఎంపీడీవో ఎన్. విజయకుమార్
- ఎల్కతుర్తి మండల ఇందుజ్ఞాన వేదిక ప్రబోధా సేవాసమితి అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి ఆధ్వర్యంలో



ఎల్కతుర్తి, మార్చి 25,(జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎన్. విజయకుమార్త్రైతశకం కాలసూచికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రైత శకం కాలసూచికలో ఆధ్యాత్మిక అంశాలను సమగ్రంగా, సరళమైన భాషలో పొందుపరిచినట్లు తెలిపారు. శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు అందించిన జ్ఞానం ఇందులో విశదంగా వివరించబడిందని పేర్కొన్నారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మల విశిష్టతలను స్పష్టంగా వివరిస్తూ, "యుగాది" అనే పదం "ఉగాది"గా ఎలా మారిందో అర్థసహితంగా వివరించారని స్వామివారిని కొనియాడారు. అలాగే చైత్రమాసం నుంచి ఫాల్గుణమాసం వరకు తెలుగు సంప్రదాయ కాలమానాన్ని ప్రతిబింబించే విధంగా కాలసూచిక రూపొందించబడినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ సి హెచ్ రవి, సూపరింటెండెంట్ కే శ్రీనివాస్, ఏఈ ఆర్డబ్ల్యూఎస్ అనురాగ్, జూనియర్ అసిస్టెంట్ కే రమేష్, టైపిస్ట్ ఆర్ రజిని, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండలో బీజేపీ మండల శిక్షణా తరగతులు విజయవంతం చేయాలి



చింతపల్లి, మార్చి 25: జనసముద్రం న్యూస్ ప్రతినిధి

ఈనెల 28, 29 తేదీలలో దేవరకొండలో నిర్వహించనున్న బీజేపీ మండల రాజకీయ శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని పార్టీ నేతలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చింతపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు సముద్రాల నగేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు చేనమోని రాములు, ప్రశిక్షణ అభియాన్ మండల ఇంచార్జ్ శివర్ల రమేష్ మాట్లాడుతూ దేవరకొండలో జరగనున్న శిక్షణా తరగతులకు చింతపల్లి మండలంలోని అన్ని గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. భారతీయ జనతా పార్టీ నైతిక సిద్ధాంతాలైన అత్యోదయ భావన, ఏకాత్మ మానవతావాదం వంటి అంశాలపై ఈ శిక్షణా తరగతుల్లో విస్తృతంగా చర్చలు జరుగుతాయని తెలిపారు. అలాగే గత 12 సంవత్సరాలలో పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై కూడా సమావేశాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రశిక్షణ అభియాన్ మండల సహ ఇంచార్జ్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు కుక్కడపు రామకృష్ణ ,మండల ప్రధాన కార్యదర్శులు వెన్నం శేఖర్, బొడ్డు మహేష్, ఎర్ర వెంకటయ్య, సోమరాజు ప్రదీప్, గజ్జ అభినవ్, తాళ్ళపల్లి చంద్రశేఖర్, రాము తదితరులు పాల్గొన్నారు.

# జలవనరుల శాఖ మంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర ఐడిసి డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని.





మైలవరం మార్చి 25: జన సముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)

రాష్ట్ర ఇరిగేషన్ కార్యాలయం నందు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు ని రాష్ట్ర ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మరియు ఇతర డైరెక్టర్లతో కలిసి రాష్ట్ర ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని మర్యాదపూర్వకంగా కలిసి ఎన్టీఆర్ జిల్లా పరిధిలో సుమారు 100 ఇరిగేషన్ లిఫ్ట్ స్కీం కింద వేల అయుకట్టు రైతాంగం పంటలు సాగు చేస్తున్నారు, గత ఐదు సంవత్సరాల పాలనలో మెయింటెన్స్ లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు,
కావున వెంటనే మెయింటెన్స్ చేయించాలని రైతుల తరుపునవిజ్ఞప్తి చేశారు,
దీని పట్ల మంత్రి సానుకూలంగా స్పందించారు.

# రైతన్నా...మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ షఫీ నాయక్



లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మార్చి 25

రైతన్నా...మీకోసం కార్యక్రమంలో భాగంగా... అన్నదాత సుఖీభవ మూడవ విడత రైతుల ఖాతాలో జమ అయిన సందర్భంగా... లక్కిరెడ్డిపల్లి టౌన్ మరియు గాండ్లపల్లి, లో నిర్వహించిన రైతన్నా...మీకోసం కార్యక్రమంలో పాల్గొనీ, వ్యవసాయ అనుబంధ రంగాలు ,మార్కెటింగ్ శాఖ అధికారులతో కలిసి ప్రతి రైతు ఇంటి దగ్గరికి వెళ్లి రైతునుబిరాజుగా చేసేందుకు మన ప్రభుత్వం అమలు చేస్తున్న సహాయం గురించి, ఇంకా ఎన్నో చేయబోయే సహాయ సహకారాల గురించి వివరిస్తూ...వారి సమస్యలను తెలుసుకొని , మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తానని భరోసా ఇచ్చిన లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షఫినాయక్
ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ రంగాలు, మార్కెటింగ్ శాఖ అధికారులు , టిడిపి టిడిపి నాయకులు, బాలే పెద్ద రెడ్డియ్య యాదవ్, చింతకుంటపల్లి రామచంద్ర, నాగేంద్ర, రామాంజనేయులు, గంగయ్య, జయచంద్ర రెడ్డి, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ గారిని కలిసిన అంకెం సురేష్.

మైలవరం ప్రతినిధి,(జి అశోక్)
మార్చి 25: జనసముద్రం న్యూస్

తెలుగుదేశం పార్టీ బూత్ కమిటీల బలోపేతమే లక్ష్యంగా మంగళగిరి లోని జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు జరుగుతున్న క్లస్టర్ ఇంచార్జ్ ల ట్రైనింగ్ కార్యక్రమంలో భాగంగా నిన్నటి రోజున జరిగిన పేదల సేవలో దీపం పథకం గురించి ప్రత్యేకంగా ట్రైనింగ్ జరగ్గా క్లస్టర్ ఇంచార్జ్ లతో కాఫీ కబుర్లు పేరుతో జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మానవవనరుల అభివృద్ధి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ఆత్మీయ సమావేశం నిర్వహించి క్లస్టర్ ఇంచార్జ్ లతో




పార్టీ అభివృద్ధిపై చర్చించారు, అనంతరం మైలవరం నియోజకవర్గ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి,



జి.కొండూరు మండల క్లస్టర్ ఇంచార్జ్ అంకెం సురేష్ మర్యాదపూర్వకంగా కలిసి ముచ్చటించారు.

# ధూళిపాళ్ల వారి వివాహ వేడుకల్లో మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాదు .

మైలవరం మార్చి 25:
జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)

పొన్నూరు శాసనసభ్యుడు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కుమార్తె వివాహ వేడుకల్లో మైలవరం శాసనసభ్యుడు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు.
గుంటూరులోని ఇన్నర్ రింగ్ రోడ్డులో శ్రీ కన్వెన్షన్ హాల్లో బుధవారం జరిగిన వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ నూతన వధూవరులు నాగసాయి వైదీప్తి, కెవిన్ రామ్ లనుఆశీర్వదించి,వారికిశుభాకాంక్షలుతెలియజేశారు.



ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కి, ప్రత్యేకంగా



శుభాకాంక్షలు తెలిపారు.

# శాశ్వతంగా మంచినీటి సమస్యకు పరిష్కారం చూపిన.. సర్పంచ్, ఉప సర్పంచ్.

## నూతనంగా ఏర్పాటుచేసిన రెండు మంచినీటి బోర్లను ప్రారంభించిన.. సర్పంచ్, ఉపసర్పంచ్ లు

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

మణుగూరు మండలం, సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధి,1వ వార్డు వాగు మల్లారంలో నూతన ఏర్పాటుచేసిన రెండు మంచినీటి బోర్లను ప్రారంభించిన సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ .

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతు**

రాబోయే వేసవికాలంలో వాగుమల్లారం ప్రాంతంలో నీటి ఎద్దడిని ముందుగానే ఊహించి రెండు నూతన బోర్లను ఏర్పాటు చేసి వాటిని ప్రారంభించడం అయినదని. దానివల్ల ఈ ప్రాంతంలో శాశ్వతంగా



నీటి సమస్యకు పరిష్కారం లభించిందని అన్నారు. అలాగే సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లను చేస్తున్నామని అన్నారు.

ఈకార్యక్రమంలోసమితి సింగారం గ్రామపంచాయతీ వార్డు సభ్యులు కోలపిన్ని మానస,మంగతాయారు, మాజీ వార్డు సభ్యురాలు గద్దల ఆదిలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ యం చారీ,ఎస్ గణేష్ రెడ్డి, బొజ్జా త్రిమూర్తులు, ఎండి యాకూబ్ అలీ,భాగం రవి, బుర్ర సదానందం,ఎస్కే ఇస్మాయిల్ పాషా, జూకంటి వెంకటాచారి, మేకల లింగయ్య, మరియు అశోక్ నగర్ స్నేహ యూత్ సభ్యులు కుంటా రవి, భోగా వెంకట్, సాంబ, నిఖిల్ చారి, పోలోజు లోకేష్ , పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ మరియు స్థానిక ప్రజలు భారీ ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సాగును పండుగలా మార్చడం సీఎం చంద్రబాబు లక్ష్యం :ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

## 85 మందికి రూ. 55,71,034 విలువైన చెక్కులను పంపిణీ

గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్

వ్యవసాయాన్ని పండుగ చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. రైతన్న మీ కోసం వారోత్సవాల్లో భాగంగా ఆయన మంగళవారం మర్లపాలెం గ్రామంలో పర్యటించారు.
ఈ సందర్భంగా ఆయన నేరుగా రైతులను కలిసి, సాగులో వారు ఎదుర్కొంటున్న సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు.

**అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...**

కూటమి ప్రభుత్వం రైతన్నల పక్షపాత ప్రభుత్వమని, అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన సాగునీటి ప్రాజెక్టులు, కాలువల పూడికతీత పనులపై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేసేలా చర్యలు చేపడతామని హామీ




ఇచ్చారు. క్షేత్రస్థాయిలో రైతుల నుంచి వచ్చిన విన్నపాలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.
అనంతరం గన్నవరంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ 85 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) కింద మంజూరైన రూ. 55,71,034 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరప్రదాయిని అని అన్నారు. వైద్యం కోసం అప్పుల



పాలవుతున్న కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం ఈ నిధులను వేగంగా విడుదల చేస్తోందని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడటమే తమ బాధ్యత అని కేవలం రాజకీయాల కోసమే కాకుండా, ప్రజల కష్టాల్లో పాలుపంచుకోవాలనే ఉద్దేశంతోనే నిరంతరం అందుబాటులో ఉంటున్నామని చెప్పారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఎప్పుడూ కట్టుబడి ఉంటానని యార్లగడ్డ స్పష్టం చేశారు .

# ప్రజా దర్బార్‌తో ప్రజా సమస్యలకు త్వరిత పరిష్కారం: ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

జన సముద్రం ప్రతినిధి సురేష్ గన్నవరం

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ కార్యక్రమాలుసమర్థవంతమైనవేదికగానిలుస్తున్నాయ ని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. మంగళవారం గన్నవరం టీడీపీ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా ఆయన నియోజకవర్గానికి చెందిన ప్రజలను నేరుగా నేరుగా అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా భూవివాదాలు, పింఛన్లు, రేషన్, గృహ నిర్మాణం, రహదారులు, తాగునీరు తదితర అంశాలకు



సంబంధించిన పలు అర్జీలు ప్రజలు స్వీకరించారు. ప్రతి అర్జీని పరిశీలిస్తూ సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే, సమస్యలను ఆలస్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, వారి వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుని పరిష్కారం చూపడమే ప్రజా దర్బార్ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండటం ప్రజాప్రతినిధుల బాధ్యత అని, ప్రతి సమస్యకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని యార్లగడ్డ వెంకట్రావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాల నందు చిత్తా శౌర్యా రెడ్డి ట్రస్ట్ ద్వారా పిల్లలకు దుస్తుల పంపిణీ

రామాపురం జనసముద్రం న్యూస్ మార్చి 25

అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం
రామాపురం మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలుర గురుకులం, పాఠశాల మరియు కళాశాల నందు అన్నీ తరగతుల విద్యార్థులకు చిత్తా శౌర్యారెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్, పోరుమామిళ్ల వారి తరపున డాక్టర్ గీతా మరియు థామస్ సహకారం తో దాదాపుగా రెండు లక్షల రూపాయలు విలువ గల దుస్తులని ప్యాంట్స్ & షర్ట్స్ ఉచితం గా పంపిణి కార్యక్రమం జరిగింది అని





ప్రిన్సిపల్ రామకృష్ణ తెలియజేశాడు
ప్రిన్సిపాల్ పులి రామకృష్ణ మరియు స్టాఫ్



మాట్లాడుతూ
పిల్లల వారి తల్లిదండ్రుల తరపున ధన్యవాదాలు తెలియజేశారు

# నేడు ప్రజా దర్బార్

## 26/03/2026 గురువారం టీడీపీ పార్టీ ఇంచార్జ్ & చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి




**రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ మార్చ్: 26**

(రైల్వే కోడూరు నియోజకవర్గ న్యూస్ ఇంచార్జ్ పాణ్యం లోకేష్ బాబు లోకేష్ బాబు)ఆంధ్ర ప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వినేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేయబడిందనీ. నేడు ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 01:00 గంటల వరకు రైల్వే కోడూరు రాఘవరాజుపురం ుణూ పార్టీ ఆఫీస్ నందు రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ప్రజలను స్వయంగా కలుసుకుని వారి విన్నపాలను స్వీకరిస్తారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలను ప్రత్యక్షంగా తెలియజేయవలసిందిగా కోరడమైనది.

నాయకులు,కార్యకర్తలు, ప్రజలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారికి ఒక ప్రత్యేక ప్రకటన ద్వారా హాజరు కావలసిందిగా కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ & రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి ప్రత్యేకంగా తెలిపారు.

# ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాల నేపథ్యంలో హెలిప్యాడ్, పార్కింగ్, కల్యాణవేదిక వద్ద చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్.పీ

### షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పీ.ఎస్

**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ మార్చి 25:**



ఈ నెల 27 నుండి ప్రారంభం కానున్న ఒంటిమిట్ట కోదండరాములవారి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో పలువురు రాష్ట్ర ప్రముఖులు హాజరు కానుండటం తో చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్.పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పీ.ఎస్ బుధవారం ఒంటిమిట్టలో పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. టీ.టీ.డి జె.ఈ. ఓ వీరబ్రహ్మం ఐ.ఎ.ఎస్, టీ.టీ.డి చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీ మురళీకృష్ణ ఐ.పి.ఎస్ తో కలిసి కోదండ రామాలయం, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రదేశాలు, ప్రసాద వితరణ ప్రదేశం, కల్యాణ వేదిక పరిసరాలను పరిశీలించి చేపట్టాల్సిన భద్రతా చర్యలపై రాజంపేట ఏ.ఎస్.పీ రామనాథ్ హెగ్డే కు పలు సూచనలు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా వాహనాలు వెళ్లేలా ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పలువురు వి.ఐ.పీ లు ఉత్సవాలకు హాజరు కానున్న నేపథ్యంలో తగిన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్.పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పీ.ఎస్ ఆదేశించారు. టీ.టీ.డి చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ మురళీకృష్ణ ఐ.పి.ఎస్ , రాజంపేట సబ్ కలెక్టర్ భావన, రాజంపేట ఏ.ఎస్.పీ రామనాథ్ హెగ్డే , ఒంటిమిట్ట సి.ఐ నరసింహ రాజు, ఒంటిమిట్ట, సిద్దవటం ఎస్.ఐ లు శ్రీనివాసులు, హారిక, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీవారి శాశ్వత నిత్యాన్నదానానికి విరాళం.




**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 25 ద్వారకాతిరుమల.**


ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి బుధవారం భీమవరం వాస్తవ్యులు అత్యం గణపతి కృష్ణమూర్తి దంపతులు రూ.1,00,116/- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం సూపరింటెండెంట్ ఐ వి రామారావు దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

# రేపు.. సీతారాముల కళ్యాణం.

# 28న శ్రీరామ సామ్రాజ్య పట్టాభిషేకం.







**జనసముద్రం న్యూస్ ,మార్చి 25**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దత్తత దేవాలయమైన రెండవ భద్రాచలంగా పిలువబడే తూర్పు యడవల్లి శ్రీ సీత రామచంద్ర స్వామి ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవాలు ఎంతో ఘనంగా జరుగుతున్నాయి.

ఆలయ పరిసరాలు స్వామివారి విద్యుత్ కటౌట్ ,విద్యుత్ తోరణాలు మిరుమిట్లు గొలుపుతున్నాయి.

27న శుక్రవారం ఉదయం 10 :30 ని.లకు శ్రీ సీతారామచంద్ర స్వామివారి కల్యాణం,సాయంత్రం 6 గంటలకు గ్రామోత్సవం.28న శనివారం ఉదయం 10 గంటలకు శ్రీరామ సామ్రాజ్య పట్టాభిషేకం నిర్వహిస్తామని ఆలయ ఈవో యర్రం శెట్టి భద్రాజి తెలిపారు. యావన్మంది భక్తులు, గ్రామస్తులు వేడుకల్లో పాల్గొనాలని ఆయన కోరారు.

# మార్చి 26న ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

### మార్చి 27న ధ్వజారోహణంతో మహోత్సవాల ప్రారంభం

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 25:**

ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయం వార్షిక బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. ఈ ఆలయం పురాతన, చారిత్రక ప్రాశస్త్యం కలిగినది. ఒకే శిలపై శ్రీ సీతారామ లక్ష్మణుల విగ్రహాలు ప్రతిష్ఠితమై ఉండటంతో ఒంటిమిట్టను “ఏకశిలా నగరం”గా కూడా పిలుస్తారు.

మార్చి 26 నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాలకు గురువారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించనున్నారు.

ఈ సందర్భంగా ఉదయం సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి పరివార దేవతలకు తిరుమంజనం నిర్వహిస్తారు.

అనంతరం మూలవిరాట్టులకు వ్యాసాభిషేకం, ఆరాధన, అర్చనలు నిర్వహిస్తారు.

సాయంత్రం 6 గంటల నుండి అర్చకుల వేదమంత్రోచ్ఛారణల మధ్య అంకురార్పణ శాస్త్రోక్తంగా జరుగుతుంది. ఇందులో భాగంగా శ్రీ సీతారామ లక్ష్మణుల ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక వేదికపై కొలువుదీర్చి విష్వక్సేన పూజ, కలశ ప్రతిష్ట, కలశ పూజ, వాసుదేవ పుణ్యాహవచనం, కంకణధారణ నిర్వహిస్తారు.

అనంతరంపుట్టమన్నుసేకరణకార్యక్రమాన్నినిర్వహిస్తారు.

మార్చి 27న ధ్వజారోహణం

మార్చి 27వ తేదీన ధ్వజారోహణంతో శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభం కానున్నాయి. ఉదయం 9.30 నుండి 10.15 గంటల మధ్య వృషభ లగ్నంలో ధ్వజారోహణం జరుగనుంది.

అదే రోజు ఉదయం 11 గంటలకు శ్రీరామనవమి ఆస్థానం, సాయంత్రం 4 గంటలకు శ్రీ పోతన జయంతి, కవిసమ్మేళనం నిర్వహించనున్నారు. రాత్రి 7 నుండి 9 గంటల వరకు శేష వాహనసేవపై స్వామి, అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు.

# రాష్ట్రస్థాయి క్రికెట్ క్రీడాకారుడికి అభినందన సభ

**కొమరోలు, మార్చి 25 (జనసముద్రం న్యూస్)**

ఆంధ్ర టెన్నిస్ బాల్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలకు మార్కాపురం జిల్లా కొమరోలు గ్రామం ఇస్లాంపేటకు చెందిన క్రీడాకారుడు షేక్ నాయబ్ రసూల్ ఎంపికయ్యాడు. మార్చి 1వ తేదీ తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్లో జరిగిన ఎంపికలో 113 మంది క్రీడాకారులు పాల్గొనగా వారిలో 16 మందిని ఎంపిక చేశారు. వారిలో కొమరోలు మండలానికి చెందిన షేక్ నాయబ్ రసూల్ ఎంపిక కావడం పట్ల పలువురు అభినందించారు. నాయబ్ రసూల్ వ్యాయామ ఉపాధ్యాయ శిక్షణ పొంది గత 13 సంవత్సరాలుగా క్రికెట్ ఆడుతూ అనుభవం సంపాదించాడు. మండల స్థాయిలో జరిగే క్రికెట్ పోటీలకు ఎంపైర్ గా కూడా వ్యవహరిస్తూ క్రికెట్ పై పట్టు సాధించాడు. చిన్నతనం నుండి క్రికెట్ మీద ఉన్న ఇష్టాన్ని ఉపాధ్యాయులు గుర్తించి ప్రోత్సహించారు. తాను ఈ స్థాయికి రావడానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉపాధ్యాయుల మరియు స్నేహితుల ప్రోత్సాహం ఎంతో ఉందని నాయబ్ రసూల్ తెలిపారు.





ఈ సందర్భంగా కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నాయబ్ రసూల్ కి పాఠశాల యాజమాన్యం సత్కారం చేసి ప్రోత్సహించారు.

ఈ కార్యక్రమంలో స్కూలు ఇంచార్జ్ హెచ్ఎం శ్రీనివాసులు విద్యార్థులకు తమ జీవితంలో చదువుతో పాటు క్రీడలలో రాణించాలని కోరారు. ఈ సందర్భంగా స్కూలు ఉపాధ్యాయులు మహేందర్ రెడ్డి, విశ్వరూపం,మురళి, ప్రసాద్,రఫీ,స్కూలు యాజమాన్యం నాయబ్ నీ అభినందించారు.


ఈ కార్యక్రమంలో మాజీ క్రీడాకారులు శ్రీను, తిరుపతి రెడ్డి, అయూబ్, యూసఫ్,రఫీ.జాని బాషా, స్నేహితులు హాఫీజ్ అబ్దుల్ హమీద్,ఇమ్రాన్,రసూల్ పాల్గొని క్రికెట్ లీగ్ కి ఎంపికైన నాయబ్ ను అభినందించారు. అలాగే క్రీడా సామాగ్రి (కిట్) ని బహుకరించారు.

# ఒంటిమిట్టలో భక్తి వాతావరణంలో హరిద్రా ఘటనం

## - శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి శుభారంభం







**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 25:**

కడప జిల్లా ఒంటిమిట్టలోని ప్రసిద్ధ ప్రాచీన ఆలయం శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం పవిత్రమైన హరిద్ర ఘటనం కార్యక్రమంతో ప్రారంభమయ్యాయి.

ఈ కార్యక్రమం బ్రహ్మోత్సవాలు మరియు శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాలకు శ్రీకారం చుట్టే తొలి ఆచారంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా మహిళా భక్తులు, శ్రీవారి సేవకులు, టీటీడీ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని పసుపు కొమ్ములను దంచే పవిత్ర కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

**ప్రాధాన్యం :**

హరిద్ర ఘటనంలో సిద్ధం చేసిన తాజా పసుపును స్వామివారికి నిర్వహించే స్నపన తిరుమంజనం కార్యక్రమంలో ఉపయోగిస్తారు.

అలాగేశ్రీసీతారాముల కల్యాణోత్సవానికి అవసరమైన తలంబ్రాలు సిద్ధం చేయడానికి కూడా దీనిని వినియోగిస్తారు.

**కార్యక్రమం విధానం :**

ముందుగా పసుపు కొమ్ములు ఇతర పరికరాలను గర్భాలయంలో ప్రతిష్టించి పూజలు నిర్వహించారు. అనంతరం మహాలక్ష్మి ఆరాధన చేశారు. శ్రీ సూక్తం పఠనానంతరం హరిద్ర ఘటనం నిర్వహించారు.

పసుపు నూరిన తరువాత సమర్పణ చేసి తాంబూలం అందజేయడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో ఎ. ప్రశాంతి, డీఈ (ఎలక్ట్రికల్) సరస్వతి, పీఆర్ఓ ఎఫ్ఏసీ కుమారినీలిమ,సూపరింటెండెంట్ హనుమంతయ్య, ఆలయ ఇన్స్పెక్టర్ నవీన్, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన టీటీడీ జేఈవో వి. వీరబ్రహ్మం



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 25:**

ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 1న నిర్వహించనున్న శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి విచ్చేసే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లను టీటీడీ జేఈవో వి. వీరబ్రహ్మం, జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్, సీవీఎస్వో మురళీకృష్ణలతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా టీటీడీ మరియు జిల్లా అధికారులు బుధవారంఒంటిమిట్టలోనిశ్రీకోదండరామస్వామివారి ఆలయం, కళ్యాణ వేదిక వద్ద ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి కాన్వాయ్ ట్రయల్ రన్, సిఎం విడిది చేయనున్న టీటీడీ అతిథి గృహం, ఆలయ దర్శనం, వేద ఆశీర్వచనం తదితర అంశాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. అలాగే కళ్యాణ వేదిక వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్లు, గ్యాలరీలు, భక్తులకు అందించనున్న అన్నప్రసాదం కౌంటర్లను కూడా పరిశీలించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సమీక్ష సమావేశంలో జేఈవో వీరబ్రహ్మం మాట్లాడుతూ, శ్రీరామనవమి సందర్భంగా 50 నుండి 60 వేల మంది భక్తులు దర్శనానికివచ్చే అవకాశం ఉన్నందున భక్తులందరికీ రుచికరమైన అన్నప్రసాదం అందించాలని, పానకం, వడపప్పు తప్పనిసరిగా అందించాలని ఆదేశించారు. ఆలయంలో ఎండ వేడిమి నుండి భక్తులకు ఉపశమనం కలిగించేందుకు నిరంతరం నీటిని పిచికారి చేయాలని సూచించారు. అలాగే కళ్యాణ వేదికకు విచ్చేసే ప్రతి భక్తునికి వాటర్ బాటిళ్లు అందించాలని అధికారులను ఆదేశించారు.

జిల్లా ఎస్పీ శ్రీ నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ, సుమారు 3000 మంది పోలీసులతో జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు.

భక్తులకు పార్కింగ్ విషయంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్కు ఇబ్బంది లేకుండా సమగ్ర ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.

ఈ కార్యక్రమంలో సీఈ టి.వి. సత్యనారాయణ, ఎస్ఈ మనోహరం, ఎస్ఈ (ఎలక్ట్రికల్) వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఈవోలు ఎ. ప్రశాంతి, ఎ. శివప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంలో టి.బి, ముక్తి భారత్ బ్యానర్ ద్వారా అవగాహన

## మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పి.దీప

**రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ మార్చి 25(రైల్వే కోడూరు నియోజకవర్గం న్యూస్ ఇంచార్జ్ పాణ్యం లోకేష్)**

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులువారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె గ్రామ మారమ్మ దేవాలయం వద్ద 104, కుటుంబ డాక్టర్ ప్రో గ్రామ్ లో మండల వైద్యశాల డాక్టర్ పి దీప, ఎం ఎల్ హెచ్ పి ఎస్.సంధ్య, ఎం పీ హెచ్ ఏ మేల్ హెల్త్ అసిస్టెంట్ ఎం ఓబులయ్య డేటా ఎంట్రీ ఆపరేటర్ ఎం. గోపి, ఆశ వర్కర్, సారా. మస్తానమ్మ, ఏ ఎన్ ఎం, వడ్డీ. జమున, ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంలో పాల్గొని ఎంతోమంది ప్రజలకు వైద్యం అందించి వారికి అవసరమైన మందులను ఇచ్చి ఎన్నో రకాల అనారోగ్య సమస్యలతో వచ్చిన ప్రజలకు ధైర్యం తెలుపుతూ వారిని అందరిని ఎంతో ఆప్యాయతతో పలకరిస్తూ వైద్యం అందిస్తున్న ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం వైద్య బృందం మండల ఆరోగ్య కేంద్రం మహిళ డాక్టర్ పి దీప మరియు ఎం ఎల్ హెచ్ పి పీ. సంధ్య, హెల్త్ అసిస్టెంట్ ఓబులయ్య, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఎం.గోపి, ఏ ఎన్ ఎం , వడ్డీ. జమున, ఆశ వర్కర్ సారా మస్తానమ్మ మొదలైన వారు పాపిరెడ్డిపల్లి, వడ్డిపల్లి, బెస్ట్ పల్లి, పాపిరెడ్డి పల్లె 02 హరిజనవాడ, బెస్తపల్లి అరుంధతి వాడ, బెస్తపల్లి కమ్మపల్లి, పాపి రెడ్డి పల్లి ఎస్టీ కాలనీ గ్రామాల నుండి వచ్చిన ప్రజలకు అరుదైన వైద్యం అందించి అందరికీ వారి వారి ఆరోగ్య సమస్యలను బట్టి మందులను ఇచ్చి అందరికీ ఆరోగ్యం శుభ్రత పరిశుభ్రత, టీ బీ ముక్తి భారత్ బ్యానర్ ద్వారా ప్రజలు అందరికీ సూచనలు సలహాలు అందించి వైద్య బృందం ప్రత్యేక గుర్తింపు పొందారు.



# నాగంపల్లిలో వైభవంగా అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

**తూర్పుగోదావరి/సీతానగరం/**
**మార్చి 25/జనసముద్రం న్యూస్ :**

సీతానగరం మండలంలోని నాగంపల్లి గ్రామంలో బుధవారం శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కన్నులపండువగా జరిగింది. గ్రామ సర్పంచ్ దోసపాటి వీర చంద్రరావు ఆధ్వర్యంలో ఈ భారీ విగ్రహాన్ని ప్రతిష్టించారు. వైఎస్సార్‌సీపీ అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఏఎంసీ చైర్మన్ బండి పట్టాభిరామారావు, స్థానిక నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## అకాల మరణం చెందిన హోంగార్డుల కుటుంబాలకు చేయూత... జిల్లా ఎస్పీ..
## ఉద్యోగ అవకాశం కల్పించడంతో పాటు ఆర్థిక సహాయం అందజేత..

తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్
మార్చ్ 25 జనసముద్రం న్యూస్

తిరుపతి, తిరుపతి జిల్లా సూపర్ డెంట్ అఫ్ పోలీస్ కార్యాలయం లో నేడు బుధవారం జిల్లా ఏస్పీయల్.సుబ్బారాయుడు ఐపీస్, మాట్లాడుతు.... పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ అకాల మరణం చెందిన హోంగార్డుల కుటుంబాలకు అండగా నిలిచమన్నారు.

తిరుపతి జిల్లా లో విధులు నిర్వహిస్తూ అకాల మరణం పొందిన హోంగార్డు టి. రమేష్ బాబు సతీమణి యం. వసంతమ్మ కి "కంపస్సిఒనాటే అప్పోయింట్మెంట్" ద్వారా ఉద్యోగ అవకాశం కల్పిస్తూఅపాయింట్మెంట్లెటర్నుఅందజేశమన్నారు. అదేవిధంగా, ఎన్. రమణారెడ్డి (హెచ్ జి.1478) కుటుంబ సభ్యులకు రూ.5,00,000/- మరియు టి. సునీల్ కుమార్ (హెచ్జీ 116) కుటుంబ సభ్యులకు రూ.5,00,000/- మరియు జి. భాస్కర్ (హెచ్ జి.1460) కుటుంబ సభ్యులకు రూ.5,00,000/- మొత్తం రూ.15,00,000/- ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపంలో అందజేశమన్నారు.

"పోలీస్ శాఖకు అనుబంధంగా పని చేస్తూ సమాజానికి సేవలందిస్తున్న హోంగార్డు విభాగం మా కుటుంబ సభ్యులతో సమానమని, విధి





నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన హోంగార్డుల కుటుంబాలకు అండగా నిలవడం మా బాధ్యతని, వారి కుటుంబాలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో హోంగార్డ్ డీఎస్పీ కె.జే.యం. చిరంజీవి, ఏవో కె. సురేష్ బాబు, ఆర్ఐ వి.ఎస్. రమణ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ఎంఈఓను కలిసిన వైసీపీ నాయకులు & బాలల హక్కుల సాధన కమిటీ సభ్యులు.



జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్.మార్చి తేది 25

కొయ్యూరు మండల నూతన ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన పాటి సింహాచలం గారిని బాలల హక్కుల పరిరక్షణ కమిటీ ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులు, వైసీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని విద్యా పరిస్థితులపై సానుకూల చర్చలు జరిగాయి.మండలంలోని పలు గ్రామాలలో ఉన్న పాఠశాలల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని కమిటీ ప్రతినిధులు కోరారు. ముఖ్యంగా అవసరమైన ప్రాంతాల్లో కొత్త పాఠశాల భవనాల నిర్మాణంపై ఉన్నతాధికారులకు నివేదించాలని విజ్ఞప్తి చేశారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని, మండలంలో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని నూతన ఎంఈఓ పాటి సింహాచలం గారిని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ రీమల గంగాధర్, కో-కన్వీనర్లు మద్ది గోవర్ధనగిరి, పాటి చంద్రశేఖర్, పేసా ఉపాధ్యక్షులు దేపూరి రాజు బాబు, కొర్ర తిరుపతిరావు, మండల కన్వీనర్ వార నూకరాజు(జూనియర్) పాల్గొన్నారు.

## ప్రకృతి పరిరక్షణే పరమధర్మం ప్రపంచ కవిత్వ దినోత్సవం..

తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ మార్చి 25 జనసముద్రం న్యూస్



వృక్షరాజుల వక్షస్థలమున్
వాయువు విహరించు వేళ,
మంజుల మానస సారమై
పత్తిపాటి పలుకు పరిమళించె;
ప్రకృతి పరిరక్షణే పరమధర్మం
ప్రపంచ కవిత్వ దినోత్సవానికి
స్వాగతం పలుకుదాం రండీవ
నీలాంబర తలపాగ మిద
నక్షత్ర హారముల కాంతి,
మంజుల కవిత్వ దీప్తిగా
పత్తిపాటి భావ రేఖలై మెరిసె;
భూమాత వేదన వినిపించున్
ప్రపంచ కవిత్వ దినోత్సవానికి
స్వాగతం పలుకుదాం రండీవ
సరిత్సాగర గర్భమున్

సంరక్షణ స్వరమెల్ల వినిపించగా,
మంజుల హృదయ తంత్రులపై
పత్తిపాటి రాగమాల విరిసె;
జలమే జీవన మూలమని
ప్రపంచ కవిత్వ దినోత్సవానికి
స్వాగతం పలుకుదాం రండీవ

పుష్పిత వనరాజుల లోకమున్
పక్షి గానామృతమెల్ల పారగా,
మంజుల సుగుణ సాన్నిధ్యమై
పత్తిపాటి పద్య కుసుమముల విరిసె;
ప్రకృతి లాలనలోనే శాంతి
ప్రపంచ కవిత్వ దినోత్సవానికి
స్వాగతం పలుకుదాం రండీవ
భూమండల మాతృమూర్తి
బాధతో మౌనమై నిలిచిన వేళ,
మంజుల కరుణారస గంభీరమై
పత్తిపాటి వాక్యామృతమై పొంగె;
మనసారా కాపాడుదాం భూదేవిని
ప్రపంచ కవిత్వ దినోత్సవానికి
స్వాగతం పలుకుదాం రండీవ

<u>రచన: మంజుల పత్తిపాటి</u>
<u>యాదాద్రి భువనగిరి జిల్లా</u>
<u>తెలంగాణ రాష్ట్రం.</u>

## ఒంటిమిట్ట ధ్వజారోహణానికి పవిత్ర విష్ణు దర్భ సమర్పణ

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 25:

కడపజిల్లాఒంటిమిట్టలోనిశ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మార్చి 27న నిర్వహించనున్న ధ్వజారోహణ కార్యక్రమానికి ఉపయోగించే పవిత్ర విష్ణు దర్భతో తయారు చేసిన దర్భ మత్తు మరియు తాడును బుధవారం ఘనంగా ఆలయ అధికారులకు సమర్పించారు. టీటీడీ అటవీశాఖ అధికారులు ఈ పవిత్ర దర్భను ఆలయ అధికారులకు అందజేశారు.

.విష్ణు దర్భ ప్రాధాన్యం

టీటీడీ అటవీశాఖ సిబ్బంది ప్రత్యేకంగా తయారు చేసిన సుమారు 22 అడుగుల పొడవు, 7.5 అడుగుల వెడల్పు కలిగిన దర్భ మత్తు (సుమారు 60 కిలోల బరువు)తో పాటు 225 మీటర్ల పొడవు గల దర్భ తాడును ప్రతి సంవత్సరం ధ్వజారోహణ కార్యక్రమంలో వినియోగిస్తారు.

ఈ పవిత్ర విష్ణు దర్భను శుద్ధి చేసి ఎండబెట్టి ధ్వజస్తంభానికి చుట్టుతారు.





ఈ తాడుతో గరుడ పతాకాన్ని ఎగురవేయడం ద్వారా శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల ప్రారంభాన్ని సూచిస్తారు. ఈ పవిత్ర గడ్డి శుద్ధి లక్షణాలతో పాటు సూక్ష్మజీవులను నిరోధించే గుణాలు కలిగి ఉందని విశ్వసిస్తారు.

తయారీ విధానంటీటీడీ అటవీశాఖ సిబ్బంది ఏర్పేడు సమీపంలోని చెల్లూరు గ్రామ పరిసర ప్రాంతాల నుండి ఈ దర్భను సేకరిస్తారు. అనంతరం ఒక వారం రోజుల పాటు ఎండబెట్టి, సుమారు నెలరోజుల పాటు భక్తి శ్రద్ధలతో దర్భ మత్తు మరియు తాడును తయారు చేస్తారు.

ఈ కార్యక్రమంలో టీటీడీ ఇన్చార్జ్ డీఎఫ్ఓ డా. ఏ.వి.ఎన్. శివకుమార్, డీఎఫ్ఓ విజయ్కుమార్, డిప్యూటీ ఈవో ఎ. ప్రశాంతి మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీకి.. "నమ్మినబంటు".. ఈ చిన్న కుటుంబం

**- తెలుగుదేశం పార్టీ కోసం..!! ఎన్టీ రామారావు నుండి... నారా లోకేష్ వరకు, నేను ఒక కార్యకర్తగా పని చేస్తూనే ఉంటా..!!**

**- తెలుగుదేశం పార్టీ మోటివేషన్ చేయడం కోసం, 24/7 నా జీవితాన్ని అంకితం చేస్తున్నాను.. తేనేపల్లి చిన్న..!!**

తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ మార్చి 25 జనసముద్రం న్యూస్

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని రైల్వే కోడూరు మండలం ఉర్లగడ్డ పోడు పంచాయతీలోని, అరుంధతి వాడలో అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తేనేపల్లి చిన్న. కాపల్లి ఓబుల్ రెడ్డి లబ్ధిదారులు రైతులు పాల్గొనడం



జరిగినది రైతులకు అన్నదాత సుఖీభవ.. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందంటూ రైతులు చెప్పుకొచ్చారు..

## అనాథగా మారిన గిరిజన యువకుడు బెన్నాస్వామి-దాతలకొరకు ఎదురుచూపు.



జిల్లాఇంచార్జి జనసముద్రం న్యూస్.మార్చితేది 25

అల్లూరి సీతారామరాజు జిల్లా, కొయ్యూరు మండలం నడింపాలెం గ్రామానికి చెందిన పాంగి బెన్నాస్వామి జీవితం ఒక్కసారిగా విషాదంలో మునిగిపోయింది. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయన ప్రస్తుతం విశాఖపట్నం లో ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నారు.ఇప్పటికే జీవితంలో పెద్ద దెబ్బ తగిలింది. కొద్ది రోజుల క్రితమే తనకు ఏకైక ఆధారమైన తల్లి మరణించడంతో ఒంటరిగా మారిపోయిన బెన్నాస్వామి, ఇప్పుడు మరణంతో పోరాడుతూ ఆసుపత్రి పడకపై ఉన్నాడు. అతని దగ్గర చూసుకునే వారు ఎవరూ లేని పరిస్థితి మరింత హృదయ విదారకంగా మారింది.ఈ విషాద పరిస్థితిని గుర్తించిన సామాజిక కార్యకర్త రంజిత్ కుమార్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్థులు తమ వంతుగా కొంత సహాయం సేకరించినప్పటికీ,చికిత్స ఖర్చులు అధికంగా ఉండటంతో మరింత ఆర్థిక సహాయం అవసరమని తెలిపారు.మనమందరం ఒక అడుగు ముందుకు వస్తే ఒక ప్రాణం కాపాడవచ్చు అని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు. సహాయం చేయాలనుకునే దాతలు 9441981722 నంబర్ను సంప్రదించి తమ వంతు సహకారం అందించాలని కోరుతున్నారు.

## ఎమ్మెల్యే నెహ్రూ చేతుల మీదుగా బస్సు ప్రమాద బాధితురాలికి రూ.10 లక్షల చెక్కు అందజేత

గోకవరం. జనసముద్రం న్యూస్ మార్చి 25.

జగ్గంపేట ఆర్టీసీ బస్టాండ్ నందు జరిగిన బస్సు ప్రమాదంలో కాలు పోగొట్టుకున్న గోకవరం వాస్తవ్యరాలు రేవాడ రాజేశ్వరికి 10 లక్షల రూపాయలు చెక్కు అందించిన జగ్గంపేట

శాసనసభ్యులు, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ. బుధవారం నాడు రాజేశ్వరి స్వగృహమునందు సోలా ఇన్సూరెన్స్ కంపెనీ, ఇండియన్ బ్యాంక్ మేనేజర్, డ్వాక్రా సంఘాల సమక్షంలో చెక్కును అందించడం జరిగింది. గతంలో రాజేశ్వర్ కి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం అందించడం జరిగింది. అదేవిధంగా అవిటితనానికి గురైన రాజేశ్వర్ కి కృత్రిమ కాలు ఏర్పాటుకు పూర్తి సహాయ సహకార అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, సూరంపాలెం ప్రాజెక్ట్ చైర్మన్ ఉంగరాల రాము, సొసైటీ చైర్మన్ గాజింగం




సత్తిబాబు, మండల కన్వీనర్ పిల్లా చంటిబాబు, కూటమి నాయకులు,బ్యాంక్ ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బి సూర్య అనుదీప్ కుమార్, ఇన్సూరెన్స్ ఆఫీసర్ బి లోకేశ్వర్ రెడ్డి, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు అల్లాడ అరుణకుమారి,ఏపీఎం జయంత్ రాజు,సిసి కనకదుర్గ వివో ఏలు కనక రత్నకుమారి భాగ్యలక్ష్మి, మాధురి, సరోజినీ, చంద్రావతి తదితరులు పాల్గొన్నారు.

## నేడు వెల్దుర్తిలో జరుగనున్న ప్రజాదర్బార్

జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, మార్చి 25;

నేడు అనగా 26.3.2026 గురువారం ఉదయం వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తో ప్రజాసమస్యల పరిష్కార వేదిక "ప్రజాదర్బార్" కార్యక్రమం జరుగుతుందని ఎమ్మెల్యే కార్యాలయం ఓ ప్రకటనలో తెలియజేసింది. ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొనే వారు మీ యొక్క సమస్యను అర్జీ మీద తప్పక రాసి దానితో పాటు ఆధార్ కార్డు జిరాక్స్, సెల్ నెంబర్ తప్పకుండా ఇవ్వాలన్నారు.



## ఇంధన కొరత భయం.. పెట్రోల్ బంకుల వద్ద భారీ రద్దీ




జనసముద్రంన్యూస్, మాచర్ల, మార్చి 25;

పల్నాడు జిల్లాలోని మాచర్ల పట్టణం లో బుధవారం పెట్రోల్ బంక్ ల వద్ద వాహనదారుల భారీ రద్దీ కన్పించింది.

దీంతో కొన్ని పెట్రోల్ బంక్ యజమానులు బంక్ లను మూత వేశారు.

దీంతో వాహనదారులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు.

## మైలవరం యల్.బి.ఆర్.సి.ఈ లో ఐ ఎస్ ఓ రీ -సర్టిఫికేషన్ ఆడిట్.

<u>మైలవరం : ప్రతినిధి: (జి అశోక్):</u>
జన సముద్రం న్యూస్,మార్చి 25

స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఐ ఎస్ ఓ రీ - సర్టిఫికేషన్ ఆడిట్ రెండు రోజులు సక్సెస్ఫుల్గా ముగిసింది.గ్లోబల్ స్టాండర్డ్స్ ప్రకారం క్వాలిటీ ఇంప్రూవ్మెంట్ ని మెజర్ చేయడానికి కళాశాల వారు మూడు సర్టిఫికేషన్స్ కొరకు అప్లై చేసియున్నారు . ఆడిట్ లో భాగంగా

1. ఐ ఎస్ ఓ 21001 :2018 ఎడ్యుకేషన్ మానేజ్మెంట్ సిస్టమ్ రిస్క్ అసైన్మెంట్ ప్రైవేటు ప్రాక్టీసెస్) కొరకు ,
2. ఐ ఎస్ ఓ 14001 :2015 ఎన్విరాన్మెంటల్ మేనేజ్మెంట్ సిస్టం (ప్రాక్టీస్) కొరకు 3. ఐ ఎస్ ఓ 50001 :2018 ఎనర్జీ మేనేజ్మెంట్ సిస్టం (ప్రాక్టీస్ ) కొరకు ఆడిట్ జరిగింది.





ఈ సందర్భంగా( ఎల్ ఇ ఏ డీ ఆడిటర్ ఆఫ్ ఎ క్యూసి) మానేజ్మెంట్ సిస్టమ్ , న్యూ ఢిల్లీ యల్.నాగరాజు వివిధ విభాగములలో సెక్షన్స్ ను సందర్శించి కళాశాలలో క్వాలిటీ ఇంప్రూవ్ మెంట్స్ ని తనిఖీ చేసియున్నారు. ఎనర్జీ సేవింగ్ కొరకు ,ఎన్విరాన్మెంటల్ అభివృద్ధి కొరకు , ఎడ్యుకేషనల్ క్వాలిటీ ఇంప్రూవ్ మెంట్ కొరకు కళాశాల తీసుకుంటున్న చర్యలకు అభినందిస్తూ పై సర్టిఫికెట్స్ ను రికమండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.

ఈ సందర్భంగా మేనేజ్మెంట్ రిప్రజెంటేటివ్ డా.ఏ.ఆదిశేషారెడ్డి ని మరియు వివిధ విభాగాధిపతులను, ఇతర సిబ్బందిని కళాశాల మానేజ్మెంట్ మరియు ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు అభినందించారు.



## నేటి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పర్యటన వివరాలు

జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, మార్చి 24;

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేడు అనగా ఈనెల 26 గురువారం ఉదయం 9 గంటలకు దుర్గి మండలం లోని తేరాల గ్రామంలో దుర్గి మార్కెట్ యార్డు సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న ఉచిత పశువైద్య శిబిరంలో పాల్గొంటారు. అనంతరం ఉదయం 10.30 నిమిషాలకు మాచర్ల నియోజకవర్గంలో మండల కేంద్రమైన వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోనిర్వహించేప్రజాదర్బార్కార్యక్రమంలో పాల్గొంటారని శాసన సభ్యుల వారి కార్యాలయం తెలియజేసింది.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# దళిత క్రైస్తవుల పై సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధం

# మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగులమూడి రాజు



**కంకిపాడు, మార్చి 25 ( జన సముద్రం ప్రతినిధి సురేష్ )**

దళిత క్రైస్తవుల అంశంపై తాజా సుప్రీంకోర్టు తీర్పు పై మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగులమూడి రాజు తీవ్రంగా స్పందించారు. బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఈ తీర్పు పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, ముఖ్యంగా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 మరియు ఆర్టికల్ 25 లను నేరుగా ఉల్లంఘిస్తుందని ఆయన పేర్కొన్నారు.

ఆర్టికల్ 15 ప్రకారం మతం,కులంఆధారంగా వివక్ష చూపరాదని రాజ్యాంగం స్పష్టంగా చెబుతుందని. అలాగే ఆర్టికల్ 25 ప్రతి పౌరుడికి తనకు నచ్చిన మతాన్ని అనుసరించే స్వేచ్ఛను కనిపించిందని ఈ నేపథ్యంలో, ఒక వ్యక్తి మత మార్పిడి చేసుకున్న కారణంగా అతనికి లభించే సామాజిక రక్షణలను తొలగించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని గోగులమూడి రాజు అభిప్రాయపడ్డారు. మత స్వేచ్ఛను కుల హక్కులతో అనుసంధానం చెయ్యడం సరైన పద్ధతి కాదని ఆయన స్పష్టం చేశారు.

అదేవిధంగా, కేంద్ర ప్రభుత్వం తప్పనిసరిగా ఈ తీర్పుపై పునర్విచారణ కోరుతూ సుప్రీంకోర్టులో అప్పీల్ దాఖలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అణగారిన వర్గాల హక్కులను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని, ఈ విషయంలో కేంద్రం మౌనం వహించకూడదని ఆయన పేర్కొన్నారు. క్రైస్తవ్యం, ఇస్లాం లేదా బౌద్ధం వంటి మతాలకు మారినప్పటికీ, షెడ్యూల్డ్ కులాలకు చెందిన వ్యక్తులు సామాజికంగా ఎదుర్కొనే వివక్ష పూర్తిగా తగ్గిపోలేదని ఆయన గుర్తు చేశారు. ఈ తీర్పు వల్ల క్రైస్తవ్యం లేదా ఇస్లాం మతాల ను అనుసరించే లక్షలాది అణగారిన పౌరులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఎస్ సి. ఎస్ టి అట్రాసిటీస్ చట్టం కింద లభించే రక్షణలు వారికి అందకపోవటం, వారి భద్రతపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ తీర్పు మత స్వేచ్ఛ, మానవత్వం, సామాజిక న్యాయం వంటి రాజ్యాంగ విలువలపై ప్రభావం చూపే అవకాశం గా మారిందని అణగారిన వర్గాల హక్కులను

పరిరక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# పోలవరం ఎమ్మెల్యే మీద అసత్య ఆరోపణలు ఖండించిన కుక్కునూరు మండల జనసేన నాయకులు

**కుక్కునూరు, 25 మార్చి 2026,**
**జనసముద్రం ప్రతినిధి మణికంఠ**



కుక్కునూరు మండలంలో కొన్ని పంచాయితీలలో ఏర్పాటుచేసిన జామాయిల్, జామ నర్సరీల విషయంలో ఓ ఎలక్ట్రానిక్ మీడియా ఛానల్లో పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అండతో అటవీ, రెవెన్యూ భూములను కబ్జా చేసి నర్సరీ వ్యాపారాన్ని యదేచ్చగా నిర్వహిస్తున్నారని వచ్చిన కథనాలను కుక్కునూరు జనసేన మండల పార్టీ తీవ్రంగా ఖండించింది . గత 20 ఏళ్లుగా నిర్వహిస్తున్న వ్యాపారాన్ని ప్రస్తుత ఎమ్మెల్యేకి ఆపాదించడం సమంజసం కాదని దీనిపై అసత్య కథనాలు ప్రచారం చేసిన మీడియా ప్రతినిధి పై, సంస్థపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ కుక్కునూరు మండల జనసేన ఉపాధ్యక్షులు మంత్రి గోపాలకృష్ణ, మోదుంపురపు వెంకన్నబాబు ఆధ్వర్యంలో కుక్కునూరు పోలీస్ స్టేషన్ లో బుధవారం నాడు పిర్యాదు చేశారు.

**ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షులు మాట్లాడుతూ**

జామాయిల్ నర్సరీలకు గౌరవ పోలవరం శాసనసభ్యులకుసంబంధంఉందని నిరూపించగలరా అని ప్రశ్నించారు. దీనిపై బహిరంగ చర్చకు మేము సిద్ధమని సవాల్ విసిరారు. అసత్య కథనాలపై సదరు మీడియా సంస్థ స్పందించి బహిరంగ క్షమాపణ కోరకపోతే చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమం లో జనసేన ఉపాధ్యక్షులు మంత్రి గోపాల కృష్ణ, మోదుంపురపు వెంకన్న బాబు, సీనియర్ నాయకులు చల్ల కోటేశ్వరరావు, టౌన్ ప్రెసిడెంట్ కె సీతారామయ్య, వార్డ్ మెంబెర్ గాడిద వెంకటేశ్వర్లు,ఆవుల శ్రీను, గంధం నాగరాజు,లక్ష్మణ స్వామి,రామ కృష్ణ,జగదీశ్ తదితరులు పాల్గొన్నారు

# చిన్న వెంకన్న సేవలో మాజీ మంత్రి.

# కాపు అభినందన సభకి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అంబటి రాంబాబు.

**జనసముద్రం న్యూస్ ,మార్చి 25**
**ఏలూరు జిల్లా , ద్వారకాతిరుమల.**






ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి మాజీ మంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబటి రాంబాబు బుధవారం ఉదయం ఆలయానికి విచ్చేశారు. వారికి స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు, స్వామివారిప్రసాదాలనుశేష వస్త్రాన్ని సమర్పించారు. అనంతరం ద్వారకాతిరుమల శ్రీ శ్రీ కృష్ణ దేవరాయ కాపు కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన అభినందన సభ కాపు సంఘ సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జి తానేటి వనిత ఉంగుటూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పుప్పాల వాసు బాబు భీమవరం నియోజవర్గ ఇన్చార్జి మరియు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కాపు సంఘం అధ్యక్షులు చిన్ని మిల్లి వెంకట రాయుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మామిళ్ళపల్లి జయప్రకాష్ తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇన్చార్జి వద్దే రఘు రామ్ రాష్ట్ర యువజన విభాగ సంయుక్త కార్యదర్శి పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్ , ద్వారకాతిరుమల కాపు సంఘం అధ్యక్షులు రుద్ర వెంకట శివాజీ మండల యూత్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా విచ్చేసిన అంబటి రాంబాబుని సమావేశంలో సత్కరించి స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘ సోదరులు , తదితరులున్నారు.

# ఈనెల 31వ తేదీన ఏఐటియుసి పల్నాడు జిల్లా ద్వితీయ మహాసభలను

# జయప్రదం చేయండి : జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు పిలుపు

**జనసముద్రంన్యూస్, నర్సరావుపేట, మార్చి 25:**




ఏఐటియుసి ద్వితీయ మహాసభల కరపత్రాన్ని బుధవారం విడుదల చేయడం జరిగింది. ఈనెల 31వ తేదీన స్థానిక ఎన్జీఓ హోమ్ లో ద్వితీయ మహాసభలు జరగనున్నాయని ఈ మహాసభను జయప్రదం చేయాలని కాసా రాంబాబు పిలుపునిచ్చారు. ఈ మహాసభల్లో ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎస్. వెంకటసుబ్బయ్య, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ వి. రాధాకృష్ణమూర్తి, రాష్ట్ర నాయకులు కామ్రేడ్ ఎం.బాల కాశి, జిల్లా సీనియర్ నాయకులు కామ్రేడ్ ఏ. మారుతి వరప్రసాద్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ఎస్కే హుస్సేన్ తదితరులు హాజరు కానున్నారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాల పైన ఈ మహాసభల్లో భవిష్యత్తు కార్యక్రమం రూపొందించుకొని పోరాటాలకి రూప కల్పన చేసేందుకు ఈ మహాసభలు ఎంతగానో దోహదపడతాయని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణ రాజు, ఏ వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు మహంకాళి సుబ్బారావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.నాగేశ్వరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వైదన వెంకట్, ఏఐటియుసి ఏరియా కార్యదర్శి ఎస్కే జాను సైదా, వెంకటేష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన సీఐ,ఎస్ఐ.

**జనసముద్రం న్యూస్**
**ఏలూరు జిల్లా మార్చి 25 ద్వారకాతిరుమల.**




ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వారి జీవితానకే కాదు కుటుంబానికి కూడా రక్షణ అని భీమడోలు ఇన్స్పెక్టర్ కృష్ణ అన్నారు.ఏలూరుజిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఏలూరు డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్ ఆదేశాల పై భీమడోలు ఇన్స్పెక్టర్ కృష్ణ , భీమడోలు ఎస్.ఐ మదీనా భాషా ద్వారక తిరుమల ఎస్.ఐ టి.సుధీర్ ,పోలీస్ సిబ్బంది తో కలిసి ఎన్ హెచ్ -16 ఎం.నాగులపల్లిలో రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తూ హెల్మెట్ స్పెషల్ డ్రైవ్ బుధవారం నిర్వహించారు.

ఈ సందర్భంగా పోలీసులు జరిమానాలు విధించకుండా, హెల్మెట్ లేని 20 మంది వాహనదారులకు అక్కడికక్కడే హెల్మెట్లు కొనుగోలు చేయించి వాటిపై అవగాహన కల్పించారు. పోలీసులు మాట్లాడుతూ..

ప్రాణాపాయం నుండి రక్షణ రోడ్డు ప్రమాదాల్లో మరణాలు తలకు గాయాల వల్లే జరుగురున్నాయని హెల్మెట్ ధరించడం వల్లఏకాగ్రత బయటి శబ్దాలు తగ్గి డ్రైవింగ్ పై దృష్టి కేంద్రీకరించ వచ్చునని.ట్రాఫిక్ జరిమానా ల నుండి విముక్తి లభిస్తుంది. హెల్మెట్ కొనే టప్పుడు తప్పని సరిగా ఐ ఎస్ ఐ మార్కు ఉన్నదో లేదో చూసుకోవాలి. కేవలం పోలీసుల నుండి తప్పించు కోవడానికి కాకుండా, మీ ప్రాణాలను కాపాడుకోవడానికి హెల్మెట్ ధరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శ్రీనునాయక్ కు కుక్కమూడి ప్రసాద్ విజ్ఞప్తి



**జనసముద్రంన్యూస్, మాచర్ల, మార్చి 25;**

మాచర్ల కార్మిక శాఖ కార్యాలయ పరిధిలోని భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ బుధవారం మాచర్ల పట్టణంలోని సహాయ కార్మిక శాఖ అధికారి వారి కార్యాలయం నందు సహాయ కార్మిక అధికారి ( అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్) అయిన ఆర్.శీను నాయక్ ను కలిసి విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా కార్మికుల సమస్యల గురించి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లగా వారు సమస్యలపై సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

అనంతరం ఇటీవల 2026 మార్చి 8న మాచర్ల కార్మిక శాఖ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టిన ఆర్.శ్రీను నాయక్ ను ప్రజా సంఘాల నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

తనను సన్మానించిన ప్రజా సంఘాల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ను సన్మానించిన వారిలో దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి, సీనియర్ దళిత నాయకుడు అల్లి అచ్చయ్య తదితరులు ఉన్నారు.

# వై.ఎన్.ఆర్ ఛారిటీస్ ఆధ్వర్యంలో వికలాంగునికి వీల్ చైర్ అందజేత





**కానూరు, మార్చి 25: జన సముద్రం ప్రతినిధి సురేష్**

పెనమలూరు నియోజకవర్గం, కానూరు గ్రామంలో బుధవారం వై.ఎన్.ఆర్ (వైఎన్ఆర్) ఛారిటీస్ ఆధ్వర్యంలో మానవతా దృక్పథంతో సహాయ కార్యక్రమం నిర్వహించారు.

గ్రామానికి చెందిన గరికే చిన్న యేసు అనే దివ్యాంగుడు తన అవసరార్థం వీల్ చైర్ కావాలని స్థానిక నివాసి కొక్కిలిగడ్డ జాన్ బాబును కోరారు. ఈ విషయాన్ని జాన్ బాబు వై.ఎన్.ఆర్ ఛారిటీస్ ఛైర్మన్ యలమంచిలి జయప్రకాష్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి వీల్ చైర్‌ను విరాళంగా అందజేశారు. దీనితో పాటు స్థానిక మహిళలకు చీరల పంపిణీ కూడా చేపట్టారు.

కానూరులోని దేవభక్తుని చక్రవర్తి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వై.ఎన్.ఆర్ ఛారిటీస్ ఛైర్మన్ యలమంచిలి జయప్రకాష్, పెనమలూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్ ఛార్జ్ దేవభక్తుని చక్రవర్తి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కె. జాన్, మండవ మాధవ, కనగాల రాజశేఖర్, మాదు బోసు బాబు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రైతన్న మీకోసం లో పాల్గొన్న రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ & కూడా చైర్మన్ శ్రీ ముక్కా రూపానంద రెడ్డి



**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ మార్చి 25**
**(రైల్వే కోడూరు నియోజకవర్గం న్యూస్ ఇంచార్జ్ పాణ్యం లోకేష్ బాబు)**

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం రైల్వే కోడూరు మండలంసూర్పరాజు పల్లి గడపగడపకు వెళ్లి రైతన్న మీకోసం కార్యక్రమం గురించి వివరించిన ముక్కా రూపానంద రెడ్డి గారు తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండల పరిధిలోని సురపు రాజు పల్లి లో బుధవారం రైల్వేకోడూరు నియోజకవర్గ టిడిపి బాధ్యులు మరియు కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన మూడో విడత అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా రైతన్న మీకోసం కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటగా సురపు రాజు పల్లి లోని అన్ని గృహాలకు కూటమి నాయకులతో కలిసి ముక్కా రూపానంద రెడ్డి రైతన్న మీకోసం కార్యక్రమానికి సంబంధించి కరపత్రాలను ప్రజలకు ఇస్తూ రైతన్న కోసం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది.

ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రైతుల సంక్షేమం, అభివృద్ధి పై అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఇటీవల అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా మూడవ విడత నిధులను విడుదల చేసి వారి ఖాతాలో నేరుగా జమ చేసి కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతిగా నిరూపించడం జరిగిందని తెలియజేస్తూ అంతే కాకుండా గౌరవ భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో రైతుల అభివృద్ధికి పలు సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతున్నాయని కూటమి ప్రభుత్వం సమన్వయంతో రైతులకు ఇంతవరకు లభించని స్థాయిలో ప్రయోజనాలు అందడం జరిగిందని భవిష్యత్తులో కూడా రైతన్నల కోసం మరిన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించుటకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, , జయప్రకాశ్ , పెద్ద ఓరంపాడు టిడిపి యువ నాయకులు కొమ్మిరెడ్డి సురేందర్ రెడ్డి, మంగంపేట టిడిపి యువ నాయకులు సీనియర్ నాయకులు తల్లెం రమణారెడ్డి, కోడూరు జనసేన నాయకులు తాత్యంశెట్టి శెట్టి నాగేంద్ర, రాఘవ రాజాపురం నాయకులు సుదర్శన్ రెడ్డి కూటమి నాయకులు ,కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
Janasamudram News జన సముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
సంప్రదించండి..9494184136
www.janasamudram.com
www.epaper.janasamudram.com

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## ఎమ్మెల్యే మీద అసత్య ఆరోపణలు ఖండించిన జనసేన నాయకులు..



**కుక్కునూరు,మార్చి 25( జనసముద్రం న్యూస్ , )**

కుక్కునూరు మండలంలో కొన్ని పంచాయితీలలో ఏర్పాటుచేసిన జామాయిల్, జామ నర్సరీల విషయంలో ఓ ఎలక్ట్రానిక్ మీడియా ఛానల్లో పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అండతో అటవీ, రెవెన్యూ భూములను కబ్జా చేసి నర్సరీ వ్యాపారాన్ని యదేచ్చగా నిర్వహిస్తున్నారని వచ్చిన కథనాలను కుక్కునూరు జనసేన మండల పార్టీ తీవ్రంగా ఖండించింది . గత 20 ఏళ్లుగా నిర్వహిస్తున్న వ్యాపారాన్ని ప్రస్తుత ఎమ్మెల్యేకి ఆపాదించడం సమంజసం కాదని దీనిపై అసత్య కథనాలు ప్రచారం చేసిన మీడియా ప్రతినిధి పై, సంస్థపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ కుక్కునూరు మండల జనసేన ఉపాధ్యక్షులు మంత్రి గోపాలకృష్ణ, మోదుంపురపు వెంకన్నబాబు ఆధ్వర్యంలో కుక్కునూరు పోలీస్ స్టేషన్ లో బుధవారం నాడు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షులు మాట్లాడుతూ జామాయిల్ నర్సరీలకు గౌరవ పోలవరం శాసనసభ్యులకు సంబంధం ఉందని నిరూపించగలరా అని ప్రశ్నించారు. దీనిపై బహిరంగ చర్చకు మేము సిద్ధమని సవాల్ విసిరారు. అసత్య కథనాలపై సదరు మీడియా సంస్థ స్పందించి బహిరంగ క్షమాపణ కోరకపోతే చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో జనసేన ఉపాధ్యక్షులు మంత్రి గోపాల కృష్ణ, మోదుంపురపు వెంకన్న బాబు, సీనియర్ నాయకులు చల్ల కోటేశ్వరరావు, టౌన్ ప్రెసిడెంట్ కె సీతారామయ్య, వార్డ్ మెంబెర్ గాడిద వెంకటేశ్వర్లు, ఆవుల శ్రీను, గంధం నాగరాజు,లక్ష్మణ స్వామి,రామ కృష్ణ,జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

## మంచి మనసున్న వ్యక్తి యలమంచిలి జై ప్రకాష్





**జనసముద్రం న్యూస్ ,మార్చి 25**

25-03-26 బుధవారం వారం పెనమలూరు నియోజకవర్గం లో కానూరు గ్రామంలో నివాసం ఉంటున్న గరికే చిన్న యేసు అనే కాలు లేని వికలాంగునకు వీల్ చైర్ కావాలి అని స్థానిక కానూరు గ్రామస్తుడు కొక్కిలిగడ్డ జాన్ బాబు ని అడగగా వారు YNR చారిటీస్ చైర్ మెన్ శ్రీ జయప్రకాష్ అర్థించగా వారు వెంటనే స్పందించి వీల్ చైర్ డొనేట్ చెయ్యడము జరిగినది మరియు మహిళలు కు చీరలు పంపిణి చెయ్యడము జరిగింది ఈ సహాయ కార్యక్రమం కానూరు దేవభక్తుని చక్రవర్తి ఆఫీస్ నందు జరిగినది

ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా యలమంచిలి జయప్రకాష్ పెనమలూరి నియోజకవర్గ YCP ఇన్ ఛార్జ్ దేవభక్తు ని చక్రవర్తి K జాన్ మండవ మాధవ కనగాల రాజశేఖర్ మాదు బోసు బాబు మరియు స్థానిక ప్రజలు ఈ కార్యక్రమం లో పాలుగోనినారు

## కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ ఆధ్వర్యంలో పుస్తకాల వితరణ

## . జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,**
**జనసముద్రం న్యూస్ , మార్చి 25:**

ప్రజా పాలన-ప్రగతి పాలన 99 రోజుల ప్రణాళికలో బాగంగా, బుధవారం కొత్తగూడెం లోని డిస్ట్రిక్ట్ లైబ్రరీ లో రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్ ఆదేశాల మేరకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లైబ్రరీ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న "గ్రంథాలయ పండుగ" లో 15వ డివిజన్ కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ మాట్లాడుతూ..

గ్రంథాలయం యొక్క గొప్పతనం, ప్రభుత్వం వాటి రక్షణకి చేస్తున కృషి , నిరుద్యోగులకు, విద్యార్థులకు కల్పిస్తున సౌకర్యాల గురించి, అక్కడికి వచ్చిన స్కూల్ విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆకునూరి సుప్రియ కాంపిటీటివ్ ఎగ్జామ్ పుస్తకాలు, సాహిత్య పుస్తకాలు, గ్రంథాలయానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎడిషనల్ కలెక్టర్ విద్యా చందన, డి.ఎస్.పి ఆదినారాయణ, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు తో కలిసి పుస్తకాలు అందించారు.

అనంతరం గ్రంథాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి, లైబ్రేరియన్ మృదుల, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఎన్ తిమ్మాపురం ఆర్ ఎన్ ఆర్ కాలనీని సందర్శించిన కలెక్టర్ అనురాగ్ జయంతి



**జనసముద్రం న్యూస్ , మార్చి 25,యాదాద్రి భువనగిరి జిల్లా:**

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి గారిని సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి గత కొద్ది రోజుల క్రితం కలిసి బిఎన్ తిమ్మాపురం గ్రామ సమస్యల గురించి వివరించి వినతి పత్రాన్ని అందించి, మా పునరావాసం నూతన గ్రామాన్ని సందర్శించి సమస్యలను పరిష్కరించాలని కోరగా, సర్పంచ్ గారి ఆహ్వానం మేరకు కలెక్టర్ గారు స్పందించి, ఈ రోజు కలెక్టర్ గారు పునరావాస నూతన బిఎన్ తిమ్మాపురం గ్రామాన్ని అడిషనల్ కలెక్టర్, పిడిఓఅన్ని శాఖల అధికారులతో కలిసి సందర్శించి, అక్కడ ఉన్న సమస్యలను గురించి తిమ్మాపురం గ్రామ సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి గారిని అడిగి తెలుసుకున్నారు.

## వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూడాలి :

## కౌన్సిలర్లు బర్రె పూజిత జహాంగీర్, జాలిగం విఘ్నేష్



**జనసముద్రం న్యూస్ , మార్చి 25:**

భువనగిరి పట్టణంలో బుధవారం 22,23 వ వార్డుల కౌన్సిలర్లు బర్రె పూజిత జహాంగీర్, జాలిగం విఘ్నేష్ కలిసి కమిషనర్ గారిని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. పట్టణంలో వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని బోర్లను ఫ్లషింగ్ చేపించి మోటార్లు బిగించాలని అలాగే సమావేశం పెట్టి వీధి దీపాలను మరియు అత్యవసర అవసరాలకు ఉండే వాటిని ఎజెండాలో పెట్టాలని కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బర్రె నరేందర్, ఐలాపురం బాబు, కరకాల రమేష్, క్రాంతి, బాబు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ. రోడ్ శంకుస్థాపన చేసిన

## భువనగిరి మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి రవికుమార్..



**జనసముద్రం న్యూస్ , మార్చి 25:**

భువనగిరి పట్టణంలోని12వ వార్డ్ తాతనగర్ పెండింగ్ లొ ఉన్న. సీసీ. రోడ్ శంకుస్థాపన చేసిన భువనగిరి మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి రవికుమార్ మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వరులు వార్డ్. కౌన్సిలర్ శ్రీ తోటకూర విజయ లక్ష్మి వెంకటేష్ ఈ. కార్యక్రమం లో వార్డ్ ప్రజలు మరియి అధికారులు పాల్గొన్నారు.

## రక్తదానానికి యువత ముందుకురావాలి: డీఎస్పీ ఆదినారాయణ

## యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,**
**జనసముద్రం న్యూస్ , మార్చి 25:**

రక్తదానం చేయడానికి యువత పెద్ద సంఖ్యలో ముందుకురావాలనికొత్తగూడెండీఎస్పీ ఆదినారాయణ పిలుపునిచ్చారు. తద్వారా ప్రమాదంలో ఉన్న వారికి సకాలంలో రక్తం అంది ప్రాణాలు దక్కుతాయని చెప్పారు. యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు జె. బాలు ఆధ్వర్యంలో, బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోగల కొత్తగూడెం ఏరియా హాస్పిటల్లో, రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం డిఎస్పి మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, సమాజ హితానికి పాటుపడాలని సూచించారు. రక్తదానం చేయడం ద్వారా, మరొకరి ప్రాణాలను కాపాడవచ్చునని, ప్రతీ ఒక్క వ్యక్తి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చునన్నారు. క్లబ్ వ్యవస్థాపకులు జె.బాలు మాట్లాడుతూ ప్రతీ ఇంటి నుండి ఒక్క రక్తదాత ఉండేలా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఎప్పుడు ఎవరికి ఏ గ్రూపు రక్తం అవసరం వచ్చినా తమను సంప్రదించవచ్చునని చెప్పారు.

అత్యవసర పరిస్థితుల్లో రక్తం దొరకకుండా ఎవరూ చనిపోకూడదనేది తమ క్లబ్ ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు. కేవలం అవసరమైన సమయంలో రక్త దాతల నుండి రక్తం అడగడమే కాకుండా స్వయంగా ప్రతి ఒక్కరు రక్తదాతలు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వాస్పత్రుల్లో రక్తదానం చేయాలని, తద్వారా ఆస్పత్రుల్లో ఆయా గ్రూపుల రక్తం నిల్వలు ఉండి అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడుతాయని అన్నారు. ఇప్పటివరకు తమ క్లబ్ ద్వారా 46,500 మంది బాధితులకు రక్తదానం చేసినట్లు తెలిపారు. అసిస్టెంట్ మోటారు వెహికిల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకటపుల్లయ్య మాట్లాడుతూ.. వాహనదారులు రక్షణ చర్యలు పాటించడం ద్వారా ప్రమాదాలు జరిగిన సందర్భంలో, ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చునని, వాహనదారులు హెల్మెట్, సీట్‌బెల్టు తప్పనిసరిగా ధరించాలని సూచించారు. దాతలు చేసే రక్తదానం ప్రమాదాలు జరిగినసమయంలోప్రాణాలను కాపాడుతుందన్నారు. ఈ శిబిరంలో 37 మంది రక్తదానం చేసినట్లు బాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో సి.ఐ. ఇంద్రసేనారెడ్డి, డాక్టర్ ప్రవీణ్ రెడ్డి, వీరునాయక్, భరత్, రాజేష్, జుబ్బు,జయశ్రీ,కమలారాణి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అవేస్ చిస్తి







**జనసముద్రం న్యూస్ , యాదాద్రి భువనగిరి జిల్లా,,**

సామాజిక న్యాయమే కాంగ్రెస్ పార్టీ చేయమని అన్ని వర్గాలకు సుమోచిత న్యాయం కాంగ్రెస్ పార్టీలోనే సాధ్యమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అవేస్ ఉర్ రెహమాన్ చిస్తి అన్నారు. ఈరోజు భువనగిరి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో ఇటీవల జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గానికి ఎన్నికైన వారికి మరియు నూతన కౌన్సిలర్ గా ఎన్నికైన దళిత మైనార్టీ వర్గాల ప్రతినిధులకు సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు సముచిత న్యాయం సామాజిక న్యాయం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గంలో దళిత మైనార్టీ వర్గాలకు చెందిన ప్రతినిధులకు సముచిత స్థానం ఇవ్వడం స్థానిక శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి దక్కుతుందని, దేశంలో విద్వేషపూరిత వాతావరణాన్ని నెలకొల్పుతున్నారని మతతత్వ శక్తులు కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెట్టడానికి తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారని ఇలాంటి పరిస్థితుల్లో భారత దేశంలోని ప్రజలంతా కులాలకు మతాలకు అతీతంగా లౌకిక భావనతో పనిచేయాలని అన్నారు అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా ఎంపికైన చుక్క స్వామి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన ఎండి మజార్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన ఎండి అబేధాలుగార్లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఇటీవల కౌన్సిలర్ గా గెలుపొందిన ఎస్ఐ మరియు మైనారిటీ కౌన్సిల్లోర్ లను కూడ సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమం లొ బట్టు రాంచంద్రయ్య,బాబురావు,హరిప్రసాద్,మజహర్, ఆబెద్,చుక్కస్వామి,షఫీక్అహ్మద్,బబ్లు,జహంగీర్,అక్తర్ బుర్హాన్, విగ్నేష్, బొంత నర్సింహా,ఈరపాక నర్సింహా,కొల్లూరిరాజు,పడిగేలాప్రదీప్,షరీఫ్,ఇబ్రహీం,ముత్తు,రాషెద్,శంకర్, యాదగిరి,అశోక్,అతహర్, గోపి,ప్రకాష్,ఇజాజ్,సమీర్, అఫ్రోజ్, ఇంతియాజ్, అజర్, పప్పు, ఇస్తియాక్, యునుస్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాలకు బ్యాంకుల ద్వారా అందుతున్న రుణాలను కొంతమంది బ్యాంకు ఉద్యోగులు, మెప్మా అధికారులు

## ఆర్పీలు దుర్వినియోగం చేసిన దానిపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని కలెక్టర్ ఏవో కు . వినతి పత్రం.



**జనసముద్రం న్యూస్ , ,మార్చి 25**

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బిఆర్ఎస్ పట్టణ పార్టీ ఆధ్వర్యం లో మరియు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ లు కలిసి మున్సిపల్ ఎన్నికలు అయిపోయి కొత్తగా కౌన్సిలర్ లు ఎన్నిక అయి 45 రోజులు గడిచిన మున్సిపల్ సమావేశం ఏర్పాటు చేయకుండా నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు ఆయా వార్డుల సమస్యలు కౌన్సిల్కు తెలియజేసి వాటి పరిష్కారానికి మార్గం చూడవలసి ఉన్నందున వెంటనే సమావేశం ఏర్పాటు చేయాలని మరియు భువనగిరి పట్టణంలో ఉన్నటువంటి మహిళ స్వయం సహాయక సంఘాలకు

సంబంధించిన మహిళల సాధికారత కోసం స్వయం సహాయక సంఘాలకు బ్యాంకుల ద్వారా అందుతున్న రుణాలను కొంతమంది బ్యాంకు ఉద్యోగులు, మెప్మా అధికారులు మరియు ఆర్పీలు దుర్వినియోగం చేసిన దానిపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అదనపు కలెక్టర్ లేనందువలన ఏవోగారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఏ వి కిరణ్ కుమార్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మరియు కౌన్సిలర్ లు చెన్న స్వాతి మహేష్, నాకోటి నగేష్, చీమల రాజు, ఏలే భువనేశ్వరి శివ, తాడూరు బిక్షపతి,తాడెంరాజశేఖర్,నువ్వుల సుధాకర్, సుభాష్, సైదులు, మధు తదితరులు పాల్గొనడం జరిగింది.

## రామనవమి, పట్టాభిషేకం ఉత్సవాలకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు : ఎస్పీ రోహిత్ రాజు.




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,**
**జనసముద్రం న్యూస్ , మార్చి 25 :**

ఈ నెల 27వ తారీకున భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం, మిథిలా స్టేడియంలో జరగనున్న రామనవమి, మరుసటి రోజు 28న జరగనున్న పట్టాభిషేకం ఉత్సవాలకు, పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లను పూర్తిచేయాలని, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బుధవారం

భద్రాచలంలోని ఏఎస్పీ కార్యాలయంలో, పోలీసు అధికారులతోసమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ**

భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ, ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు. సెక్టార్ల వారీగా ఇన్చార్జ్ అధికారులు, తమ క్రింది స్థాయి సిబ్బందిని, ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, చర్యలు చేపట్టాలని సూచించారు.

ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణ విషయంలో, పటిష్టమైన ప్రణాళికతో, ముందుకెళ్లాలని తెలిపారు.

ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసారు. సుమారుగా 2000 మంది పోలీసులతో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలియజేసారు. భక్తుల కొరకు పార్కింగ్ స్థలాలు, లడ్డూ కౌంటర్లు, సెక్టార్ల వివరాలను తెలియజేస్తూ జిల్లా పోలీసుల తరపున ప్రత్యేకంగా ఒక QR కోడ్ ను, అదేవిదంగా ఆన్లైన్ లింకు (https://ramanavami.4sightai.com/)ను రూపొందించడం జరిగిందని తెలిపారు. కావున భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని విజ్ఞప్తి చేశారు.

## సీసీ రోడ్ ప్రారంభించిన సర్పంచ్ వెంకటకృష్ణ





**జనసముద్రం న్యూస్ , ,మార్చి 25 టేక్మాల్**

మెదక్ జిల్లా టేక్మాల్ మండల్ మల్కాపూర్ గ్రామంలో మన యువ నాయకుడు గ్రామ సర్పంచ్ వెంకటకృష్ణ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఈజీఎస్ సీసీ రోడ్ ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటకృష్ణ ఉప సర్పంచ్ గణేష్ వార్డ్ సభ్యులు అనిత, మాధవి, మౌనిక మరియు మాజీ సర్పంచ్ హన్సిబాయి పాండ్య నాయక్ మరియు గ్రామ పెద్దలు వీర గౌడ్, దన్ సింగ్, రూప్సింగ్, శంకర్, వినోద్,సుదర్శన్, జీవన్, బన్సీలాల్, సురేష్, రాఘవులు, చందర్, రాజు, కిషన్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# దీవేల్పూగొండ లో ఘనంగా ప్రారంభమైన శ్రీరామనవమి ఉత్సవాలు

## మొదటి రోజు పలు పూజలు అగ్ని హోమం

**జనసముద్రం న్యూస్ , మార్చి 25 టేక్మాల్**

మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండలం వేల్పుగొండ గ్రామం లోని రామచలం కొండపై వెలసిన దివ్యక్షేత్రం శ్రీ రామాలయ ఆలయం శ్రీ సీతా రాములు వారి 42వ కళ్యాణ మహోత్సవ ఉత్సవాలు ఈ నెల 25తేదీ నుండి 27వ తేదీ వరకు ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్ని రుస్తుంపేట శ్రీఆత్మనంద ఆశ్రమ పీఠాధిపతులు రాజయోగి వెంకట స్వామి దివ్య ఆశీస్సులతో ఇట్టి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. రామచలం కొండపై వెలసిన దేవత మూర్తులు గత కొన్ని దశాబ్దాలుగా భక్తులు అలనా పాలన చూస్తు కోరిన కోర్కెలు తీరుస్తూ భక్తుల పాలిట కొంగుబంగారమై వెలుగొలుతు వెలసిన దివ్యక్షేత్రం శ్రీ సీతారాముల క్షేత్రం 25తేదీన చైత్ర శుద్ధ సప్తమి బుధవారం ఉదయం గణపతి పూజ గోపూజ గురు పూజ స్వస్తి వచనము ఆకండ దీపారాధన అగ్ని ప్రతిష్ఠ హారతి తీర్థ ప్రసాదాలు నిర్వహిస్తారు. 26తేదీన చైత్ర శుద్ధ అష్టమి గురువారం పూజ గోపూజ శ్రీ రామ మూల మంత్రహవనము మన్యు సుక్తా యాగము హారతి నిర్వహిస్తారు. 27తేదిన శుక్రవారం ఉదయం బలిప్రధానం, గురుపూజ, గోపూజ, స్వామివారికి అభిషేకం, శ్రీరామ మూల మంత్ర వాహనము, పూర్ణాహుతి, గ్రామంలోని పురవీధుల గుండా బోనాల ఊరేగింపు, మధ్యాహ్నం సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. రాత్రి సీతారాముల పల్లకి సేవ ఊరేగింపు ఉంటుంది. ప్రతిరోజు నిత్య అన్నదాన కార్యక్రమం ఉంటుంది.





కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఎత్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆలయ కమిటీ సభ్యులు అన్నారు.

# మానికొండలో రైతన్న మీ కోసం కార్యక్రమం

## రైతుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నాం : ఎమ్మెల్యే యార్లగడ్డ

**గన్నవరం జన సముద్రం ప్రతినిధి సురేష్**

ఉంగుటూరు మండలం మానికొండ గ్రామంలో నిర్వహించిన "రైతన్న మీ కోసం" వారోత్సవాల కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, కృష్ణ జిల్లా టీడీపీ అధ్యక్షులు వీరంకి వెంకట గుర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలో రైతుల వద్దకు వెళ్లి కరపత్రాలు అందజేసి, వారి సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. గన్నవరం నియోజకవర్గం నుంచే పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ నిధులను రాష్ట్రవ్యాప్తంగా సీఎం చంద్రబాబు ప్రారంభించినట్లు గురుమూర్తి తెలిపారు. రైతులకు ఉన్న ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూడ తెలుగుదేశం పార్టీ స్థాపన తర్వాత ఎప్పుడూ లేని విధంగా మానికొండ గ్రామం భారీ మెజారిటీ ఇచ్చిందని, అందుకే ఈ గ్రామాన్ని ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. మానికొండతరిగొప్పల రోడ్డుతో పాటు ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి మొత్తం రూ.3.45 కోట్లను




కేటాయించినట్లు వెల్లడించారు. ఇందులో రూ.2.50 కోట్లతో అధ్వానంగా ఉన్న రహదారిని 10 రోజుల్లో ప్రారంభిస్తామనీ, మరో రూ.95 లక్షలతో నందమూరు రోడ్డును నిర్మిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే నియోజకవర్గంలో 60 వేల మందికి ఇంటి వద్దే రక్త పరీక్షలు నిర్వహించామని, రైతులకు ఇచ్చే పట్టాదారు పాస్ పుస్తకాలలో లోపాలను సరిచేసి, రాష్ట్ర రాజముద్రతోనే పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గన్నవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, ఉంగుటూరు మండల అధ్యక్షులు కొలుసు రవీంద్ర, రాష్ట్ర టిడిపి నాయకులు చిరుమామిళ్ల సూర్యం,



దొంతు చిన్నా, మానికొండ గ్రామ టిడిపి అధ్యక్షులు యడ్లపల్లి సాయిబాబు, మానికొండ పిఏసిఎస్ చైర్మన్ అరికట్ల రవి, కుందేటి చంద్రశేఖర్, గొడ్డళ్ల చిన్న రామారావు, బెజవాడ నాగేశ్వరరావు, చింత వాసుబాబు, కొండేటి వెంకటేశ్వరరావు, అరుమళ్ళ కృష్ణారెడ్డి, మేడేపల్లి రమ, తుమ్మల లత, దాసరి రవళి, కొసరాజు సాయి, షేక్ ఫిరోజ్, షేక్ అజీజ్, విష్ణు, పొట్లూరి భువనేశ్వరి, రాజబోయిన శివాజీ, యర్రగుంట్ల వినోద్, కొమ్మారెడ్డి రాజేష్, బోడపాటి రవి, తిరువీధి నరేష్, వేలమర్తి రాజు, లంకా సత్తిరాజు, గుడ్డేటి అనిల్, ఉయ్యూరు మురళి, తోటా నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల కేరింతల మధ్య గ్లోబల్ పబ్లిక్ స్కూల్ రెండవ వార్షికోత్సవ ఆనందోత్సవ్ వేడుకలు

**- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల**
**- ముఖ్య అతిథులుగా జడ్జ్ భరత్ కమల్, సీఐ కృష్ణంరాజు ఎస్ఐ శోభ**

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ , మార్చి 25**

మండల పరిధిలోని గ్లోబల్ పబ్లిక్ స్కూల్ లో ఆనందోత్సవ్ పేరిట జరిగిన పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమాలు పాఠశాల కరస్పాండెంట్ దాక్షాయని ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణమంతా రంగవల్లికలు,జెండాలు కట్టడంతోపాఠశాలనుప్రత్యేకంగా అలంకరించడంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి లక్కిరెడ్డిపల్లి జూనియర్ సివిల్ కోర్టు జడ్జ్ భరత్ కమల్, సీఐ కృష్ణంరాజు నాయక్, ఎస్సై గోల్కొండ శోభ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా జడ్జి భరత్ కమల్ జ్యోతి ప్రజ్వలనచేసివార్షికోత్సవవేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతు చదువుతోపాటు నైతిక విలువలు పెంపొందించుకోవాలని, అన్ని రంగాలలో రాణించాలని, విద్యార్థి దశ నుండి సామాజిక స్పృహ లక్ష్యాలను అలవర్చుకోవాలని, ఇతరులకు



సహాయపడే గుణమును పెంపొందించుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఇష్టపడి కష్టపడి చదివినప్పుడే భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అవుతుందని తెలిపారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ దాక్షాయని మాట్లాడుతూ పాఠశాల ప్రారంభించిన రెండో ఏడాదే ఆశించిన స్థాయి కంటే ఎక్కువ అడ్మిషన్లు రావటం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఇది తమ విద్యా సంస్థపై తల్లిదండ్రులకు ఉన్న నమ్మకానికి నిదర్శనమని, వచ్చే ఏడాది విద్యార్థులకు మరింత మెరుగైన వసతులను కల్పిస్తామని, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం మరువలేనిదని అన్నారు. అనంతరం చదువులో మంచి ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెమెంటోలను ముఖ్య అతిథులు అందజేశారు.





విద్యార్థినీ విద్యార్థులు దేశభక్తి పాటలకు ప్రత్యేకంగా డ్రస్సులతో చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చాలా చక్కగా వీక్షకులను ఆకట్టుకున్నాయి.
ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,విద్యార్థులుపాల్గొన్నారు

# కుర్మపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**చింతపల్లి మండల మార్చి 25 :**
**జనసముద్రం న్యూస్ , ప్రతినిధి.**

చింతపల్లి మండలంలోని కుర్మపల్లి ప్రాథమిక పాఠశాలలో 202526 విద్యా సంవత్సరానికి సంబంధించిన వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. పాఠశాల ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.
పాటలు, నృత్యాలు, నాటికల ద్వారా తమ ప్రతిభను అద్భుతంగా చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యా అధికారి ఎంఈఓఎన్. అంజయ్య,పాఠశాలప్రధానోపాధ్యాయుల ం శ్రీ మారెడ్డి నారాయణ రెడ్డి, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శ్రీమతి రామావత్ లక్ష్మి, జడ్పిహెచ్ఎస్ కుర్మపల్లి ప్రధానోపాధ్యాయులు పద్మాచారి, గ్రామ సర్పంచ్ శ్రీ కట్టా మహేష్, ఉప సర్పంచ్ పుప్పాల శ్రీశైలం హాజరయ్యారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యంఈఓ అంజయ్య మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమన్వయంతో పాఠశాల అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నదని ప్రశంసించారు.
గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ మాట్లాడుతూ, పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 37 నుండి 87కి పెరగడం అభినందనీయమని తెలిపారు.
ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్య అందిస్తున్నారని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల కృషిని అందరూ కొనియాడారు. పాఠశాల అభివృద్ధికి వారి కట్టుబాటు




ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమాన్ని విజయవంతంచేయడంలో సహకరించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.

# నాగార్జునసాగర్ హైవేపై ఘోర ప్రమాదం చెట్టుకు ఢీకొని వ్యక్తి మృతి

**చింతపల్లి, మార్చి 25 : జనసముద్రం న్యూస్ ప్రతినిధి**

చింతపల్లి మండలంలో విషాదకర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మండల పరిధిలోని కుర్మేడు విరాట్ నగర్ సమీపంలోని నాగార్జునసాగర్ హైవేపై జరిగిన ఈ ఘటనలో ఒక వ్యక్తి మృతి చెందాడు. దేవరకొండ మండలం తూర్పుపల్లి గ్రామానికి చెందిన గోవర్ధన్ ప్రయాణిస్తున్న బెలినో కారు (TS07FT4077) అకస్మాత్తుగా అదుపు తప్పి రోడ్డుపక్కనున్న చెట్టుకు బలంగా ఢీకొట్టింది. ప్రమాదం తీవ్రత అధికంగా ఉండడంతో గోవర్ధన్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. అతనితో పాటు మరో ముగ్గురు వ్యక్తులు కూడా కారులో ఉన్నట్లు తెలిసింది. వారి పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న చింతపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని గోడకొండ్ల మాల్ పీపుల్స్ హాస్పిటల్‌కు తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు, ప్రమాదానికి గల కారణాలపై విచారణ కొనసాగుతోందని ఎస్సై ముత్యాల రామ్మూర్తి తెలిపారు.




# న్యాయవాది మృతికి బార్ సంతాపం

**రాత్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,**
**జనసముద్రం న్యూస్ ,మార్చ్ 25:**

సీనియర్ న్యాయవాది, ఇల్లందు బార్ అసోసియేషన్ సభ్యుడు మేకల దుర్గయ్య అకాల మరణం పట్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ బుధవారం ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసింది.
ఆయన మరణం న్యాయవృత్తికి తీరని లోటుగా పేర్కొంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.
ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు జిల్లా బార్ అసోసియేషన్ తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.
ఈ సంతాప కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొని నివాళులు అర్పించారు.

# ప్రజా దర్బార్‌తో ప్రజా సమస్యలకు త్వరిత పరిష్కారం

## గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు






**గన్నవరం, మార్చి 25 జనసముద్రం న్యూస్ ,**

ప్రజాసమస్యలపరిష్కారానికి ప్రజా దర్బార్ కార్యక్రమాలు సమర్థవంతమైన వేదికగా నిలుస్తున్నాయని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. మంగళవారం గన్నవరం టీడీపీ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా ఆయన నియోజకవర్గానికి చెందిన ప్రజలను నేరుగా నేరుగా అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా భూవివాదాలు, పింఛన్లు, రేషన్, గృహ నిర్మాణం, రహదారులు, తాగునీరు తదితర అంశాలకు సంబంధించిన పలు అర్జీలు ప్రజలు స్వీకరించారు. ప్రతి అర్జీని పరిశీలిస్తూ సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే, సమస్యలను ఆలస్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, వారి వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుని పరిష్కారం చూపడమే ప్రజా దర్బార్ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండటం ప్రజాప్రతినిధుల బాధ్యత అని, ప్రతి సమస్యకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని యార్లగడ్డ వెంకట్రావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రణయ్ మృతి తీరని లోటు: మాజీ మంత్రి జోగి రమేష్

**కేసరపల్లి, మార్చి 25 , జనసముద్రం న్యూస్ :**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వైకాపా నేత పలగాని శివాజీ కుమారుడు ప్రణయ్ మృతి పట్ల మాజీ మంత్రి జోగి రమేష్, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.
బుధవారం గన్నవరం మండలం కేసరపల్లిలోని శివాజీ నివాసానికి వెళ్లిన వారు, ప్రణయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
అనంతరం పుత్రశోకంతో ఉన్న శివాజీని, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.



**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ**
చిన్న వయసులోనే ప్రణయ్ మరణించడం ఆ కుటుంబానికి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. శివాజీ కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో పార్టీరాష్ట్ర కార్యదర్శి రామిశెట్టి వెంకటేశ్వరరావు (.ఆర్ వి ర్), గన్నవరం ఎంపీపీ అనగాని రవి, శీలం రంగారావు, జడ్పీటీసీ ఎలిజిబెత్ రాణి, పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో సీటు సంపాదించిన

## విద్యార్థినీ, విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పిన రామకృష్ణ




**జనసముద్రంన్యూస్,పీఏపల్లి మండలం, నల్గొండ జిల్లా, మార్చి 25:**

తెలంగాణ గురుకుల పాఠశాలలో సీటు సంపాదించిన బాలాజీనగర్ తండా కి చెందిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల 11విద్యార్థినీ, విద్యార్థులకు యువ నాయకులు మెఘావత్ రామకృష్ణ నాయక్ వారికి ఆల్ ది బెస్ట్ చెప్పటం జరిగింది.
ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

# డిండిలో రోడ్డు భద్రత- ప్రాణ రక్షణ పై అవగాహన కార్యక్రమం

**జనసముద్రం న్యూస్ , ,మార్చి 25: డిండి :-**

రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకునే జాగ్రత్తల అవగాహనలో రోడ్డుభద్రత-ప్రాణ రక్షణ సదస్సు కార్యక్రమాన్ని పురస్కరించుకుని నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో డిండి ఎస్ఐ బాలకృష్ణ ఆధ్వర్యంలో ప్రజలకు, ప్రయాణికులకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని,మద్యం సేవించి వాహనాలను నడపరాదని ఈ సందర్భంగా ఎస్సై ప్రయాణికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రయాణికులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram